


# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 08 | అక్టోబర్ | 2023 | పేజీలు : 16




# పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

## 192 ఇళ్లను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం, అక్టోబర్ 7(మనం బ్యూరో) :** పేదలు ఆత్మ గౌరవంతో జీవించాలనే సంకల్పంతో డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో రూ.11.61 కోట్లతో 8 బ్లాకుల్లో నిర్మించిన 192 ఇళ్లను మంత్రి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లబ్ధిదారునికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి పూర్తి పారదర్శకతతో అందించడం జరుగుతుందన్నారు. ఒక్క ఖమ్మం నగరం పరిధిలోనే 2100 ఇళ్లను, రఘునాథపాలెం మండలంలో 400 ఇళ్లను, మొత్తంగా ఖమ్మం నియోజక పరిధిలో 2500 ఇళ్లు నిర్మించడం జరిగిందన్నారు. మల్లెమడుగు నివాసుల అభ్యర్థన మేరకు దానవాయిగూడెం ప్రధాన రోడ్డు నుండి డబల్ బెడ్ రూమ్ సముదాయం వరకు సీసీ రోడ్డు మంజూరు చేస్తామని, అక్కడ నుండి ఇక్కడికి నేరుగా రావడానికి రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్యుబి) బ్రిడ్జి ను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఏర్పరచుకున్న వారికి క్రమబద్ధీకరణకు ఇప్పటికే 5వేల మందికి జిఓ.58 క్రింద పట్టాలు ఇప్పించడం జరిగిందన్నారు. 4 వేల మందికి గృహలక్ష్మి పథకం ద్వారా సొంత స్థలం కలిగి ఇల్లు నిర్మించుకునేందుకు 3 లక్షల ఆర్థిక సహాయం మంజూరు పత్రాలు అందచేయడం జరిగిందని మంత్రి తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి పథకాల అమలులో 2లో..



# రూ.కోట్ల నిధులతో నగ రాన్ని మోడల్‌గా తీర్చి దిద్దాం : మంత్రి పువ్వాడ

**ఖమ్మం, అక్టోబర్ 7(మనం న్యూస్) :** కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయించి ఖమ్మం నగరాన్ని మోడల్ నగరంగా తీర్చిదిద్దడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ పేర్కొన్నారు. శనివారం మంత్రి రూ.7.35 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 5వ డివిజన్ బాలాజీ నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 60 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 10వ డివిజన్ సర్దార్ పటేల్ స్టేడియం నందు డిఎంఎఫ్టి నిధులు రూ. 6 కోట్లతో 400 మీటర్లు, నాలుగు లైన్ లతో నిర్మించనున్న అథ్లెటిక్ సింథటిక్ కోర్ట్ నిర్మాణ పనులకు, 48వ డివిజన్ గణేష్ నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 47 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 17వ డివిజన్ శ్రీనివాస నగర్, నందు 2లో..

## ఎంపిడిఓ కార్యాలయం

# ముట్టడి...ఉద్రిక్తం

**రఘునాథపాలెం, అక్టోబర్ 7(మనం న్యూస్) :** గృహలక్ష్మి, దళిత బంధు, డబల్ బెడ్ ఇల్లు, బిసి, మైనార్టీ బంధు తదితర సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ, మంత్రి అజయ్,అధికారుల నియంతృత్వ పోకడలను నిరసిస్తూ.. రఘునాదపాలెం మండల ఎంపిడిఓ కార్యాలయాన్ని అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యాల యంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీ సులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తోపులాట జరిగింది. ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినా ఆందోళనకారులు ఆగ లేదు. గేటు దూకి లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు అడ్డుకు న్నారు.





రఘునాధపాలెం ఎంపిడిఓ కార్యాలయం దద్దరిల్లింది. సంక్షేమ పథకా లన్నీ బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారంటూ అఖిలపక్ష పార్టీలు సిపిఎం, కాంగ్రెస్, టిడిపి, ఎంఎల్ ప్రజాపంథా, బిఎస్పి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. ఉద్రిక్తత పరిస్థితుల నడుమ కార్యాలయంలోకి వెళ్లేందుకు నాయకులు ప్రయత్నిచంగా పోలీసులు అడ్డుకున్నారు. అయినా ఆగకుండా గేట్లు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి కార్యాల యాన్ని ముట్టడించారు. పోలీసుల వైఖరిని నాయకులు ఖండించారు. మంత్రి తన అనుచరులకే సంక్షేమ పథ కాలు కట్టబెడుతున్నారని ఆరోపించారు. తీరు మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబు తామని హెచ్చరించారు.

# రేషన్ కార్డుల్లేక...సంక్షేమానికి దూరం



- పదేళ్లుగా ఇదే తంతు
- లక్షలాది కుటుంబాలకు వర్తించని సంక్షేమ పథకాలు






**భద్రాచలం,అక్టోబర్ 7( మనం న్యూస్ ):** పేదలకు రేషన్ కార్డు ఎంత ముఖ్యమైనదో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రభుత్వ సంక్షేమ ఫథకాలు అందాలంటే ఈ పత్రమే చాలా కీలకం. ఆరోగ్య శ్రీ,, పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లకు, వితంతువు, దివ్యాంగులకు పెన్షన్ లకు రేషన్ కార్డు తప్పనిసరి. అయితే తెలంగాణలో గత పదేళ్లుగా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయలేదు. లక్షలాది మంది వీటి కోసం ఎదురుచూస్తున్నారు. తమ దరఖాస్తులు పరిశీలించాలని స్థానిక తహశీల్దార్, ప్రజా ప్రతినిధులను జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. గత ఐదేళ్లలో ఏకంగా లక్షల మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేశారు. అయితే ప్రభుత్వం మాత్రం ఇంకా వీటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో వీరంతా ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు.

కొత్తగా పెళ్లై కుటుంబం నుంచి వేరుపడిన వారు, పుట్టిన పిల్లల పేర్లను రేషన్ కార్డుల్లో చేర్పించే విషయాలపైనా ప్రభుత్వ నుంచి స్పష్టత లేదు. తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులున్నాయి. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని గతంలో సుప్రీంకోర్టు కూడా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. అయితే రాష్ట్రంలో బోగస్ రేషన్ కార్డుల ఏరివేతకు ప్రభుత్వం గత నెలలలోనే కేవైసీ ప్రక్రియ చేపట్టింది. నిజమైన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారని తెలుసు కునేందుకు రేషన్ కార్డులో పేర్లున్న కుటుంబ సభ్యులంతా 2లో..

# ప్రారంభానికి నోచుకోని డబుల్ బెడ్ రూమ్స్ కాలనీలు

## వాయిదాలు వేస్తున్న ఆధికారులు –ఎన్నికల కోడ్ వస్తే లబ్ధిదారులకు నష్టం...



**భద్రాచలం, అక్టోబర్ 6( మనం న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల డబుల్ బెడ్ రూమ్ కాలనీలను రాష్ట్ర మంత్రులు ప్రారంభించి లబ్ధిదారులకు అందిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ కేంద్రంలో ఏఎంసి కాలనీ, మనబోతుల చెరువులో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ కాలనీలో ప్రారంభిస్తామని, గత ఆరు నెలల క్రితం అధికారులు ప్రకటించిన ఇప్పటివరకూ లబ్ధిదారులకు అందించలేదు. గతంలో లబ్ధిదారులను ఆదివాసులకే కేటాయిస్తూ, గ్రామ సభ కూడా ఏర్పాటు చేశారు. ఆ సభకు పట్టణంలోని వివిధ సామాజిక వర్గాల వారు వచ్చి ,గతంలో అన్ని సామాజిక వర్గాలకు డబల్ బెడ్ రూమ్ లు కేటాయించినప్పుడు ఇప్పుడు మాత్రం ఒకే సామాజిక వర్గానికి కేటాయించటం పట్ల ఆందోళన చేపట్టారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే పొదేం వీరయ్య పట్టణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ లు అన్ని సామాజిక వర్గాలకు కేటాయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, గ్రామసభను రద్దు చేయాలని అప్పటి తహసిల్దార్ ని ఆదేశించారు . అప్పట్నుంచి ఇప్పటివరకు పట్టణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ లను ప్రారంభించేందుకు అనేకసార్లు మంత్రులు సైతం ఆదేశాలు ఇచ్చిన, అధికారులు ఎందుకో సంకోచిస్తున్నారో తెలియటం లేదు. డబుల్ బెడ్ రూములు అన్ని సామజిక వర్గాలకు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్న అధికారులు ఆ దిశగా ప్రయత్నాలు చేసినట్లు ఎక్కడ కనిపించడం లేదు.

**ఎన్నికల కోడ్ వచ్చేలోపు ప్రారంభిస్తారా.....!**

కొన్ని రోజుల్లో ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నట్లు ఎన్నికల సంఘం సూచనప్రాయంగా ప్రకటించింది. అదే జరిగితే డబుల్ బెడ్ రూమ్ ప్రారంభోత్సవం వాయిదా పడే అవకాశం ఉంది. ఎన్నికల కోడ్ రాకముందే ప్రారంభిస్తారా..?రిస్క్ నిర్ణయం.....అధికార పార్టీ మైలేజ్ కోసం భద్రాచలం పట్టణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ లు ప్రారంభిస్తే సుమారు 200 మంది లబ్ధిదారులకు కేటాయించే అవకాశం ఉంది. పట్టణంలో డబల్ బెడ్ రూమ్ కోసం సుమారు 4 వేల దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు గతంలో తెలిపారు. అందరికీ న్యాయం జరగదని తెలిసినప్పటికీ, ఇప్పుడు ప్రారంభిస్తే రాజకీయ నాయకులు తమ కార్యకర్తలకు, నాయకులకు డబుల్ బెడ్రూంలో కేటాయించుకున్నారని, మిగతా లబ్ధిదారులు పార్టీపై అసంతృప్తి వ్యక్తం చేస్తే,ఆ ప్రభావం ఎన్నికల ఫలితాలపై పడుతుంది అనే దాంట్లో ఎలాంటి సందేహం లేదు.

**సేఫ్ జోన్ లో ఏ పార్టీ......**

భద్రాచలం పట్టణంలో డబల్ బెడ్ రూమ్స్ ప్రారంభించినా, వాయిదా వేసినా ఏ పార్టీ సేఫ్ జోన్ లో ఉంటుందని ఆలోచిస్తే ,ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ కొంత సేఫ్ జోన్ లో ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే గోదావరి వరదల సమయంలో జిల్లా మంత్రి అజయ్ కుమార్, ప్రభుత్వ విప్ విప్ రేగ కాంతారావు డబల్ బెడ్ రూమ్ లో ప్రారంభించి లబ్ధిదారులకు కేటాయించాలని ఆదేశించారు. ఈ విషయం మీడియాలో రావడంతో లబ్ధిదారులు తమకున్న పరిచయాలతో అధికార పార్టీ నాయకులను కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. మరికొందరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వద్ద కూడా క్యూ కట్టారు. ఎమ్మెల్యే అందరికీ న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ఏదైనాప్పటికీ ఎన్నికల కోడ్ వచ్చే లోపు డబల్ బెడ్ రూమ్ ప్రారంభిస్తారా.....?లేదా 2 రోజులలో తెలియనుంది.

# బిజెపి కూటమిని ఓడించడమే సిపిఎం లక్ష్యం

## సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

## దేశంలో అధికారంలోకి వచ్చేది ఇండియా కూటమే..




**ఖమ్మం, అక్టోబర్ 07(మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో బిజెపి దాని కూటమి పార్టీలను ఓడిరచడమే దేశవ్యాప్తంగా సిపిఎం లక్ష్యం అని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక ఖమ్మం సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి దాని కూటమి పార్టీలను ఓడిరచడమే లక్ష్యంగా సిపిఎం పనిచేస్తుందని దానికి అనుకూలంగా కార్యకర్తలు పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశంలో ఖచ్చితంగా ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని, దానికి కారణం బిజెపి ఆలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలని ఆయన అన్నారు. బిజెపి పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రానున్న ఎన్నికల్లో కచ్చితంగా బిజెపి దాని కూటమి పార్టీలకు బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రంలో కూడా ఇండియా కూటమి గానే పని చేస్తామని కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని ఎన్నికల్లో ముందుకు పోతామని అన్నారు.ఈ సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని, కచ్చితంగా ఈసారి కేంద్రంలో రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. దేశంలో రాష్ట్రంలో అనేక సమస్యల మీద ప్రజలు బయటికి వచ్చి ఉద్యమాల్లో పాల్గొంటున్నారని, ఈ ఉద్యమాల ప్రభావం కచ్చితంగా ఎన్నికల్లో ఉంటుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీగా ఆందోళన చేసే దానికోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి సమస్య మీద రాజీలేని పోరాటం చేయాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, భూక్య వీరభద్రం, వైవిక్రమ్ జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, షేక్ బషీరుద్దీన్, సుదర్శన్ రెడ్డి, కొమ్ము శ్రీను, గుడవర్తి నాగేశ్వరరావు, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య మండల కార్యదర్శి ఎడవల్లి రమణారెడ్డి, బోడపట్ల సుదర్శన్, ఎండి గౌస్, బాపట్ల సత్యనారాయణ, అంజయ్య నాయకులు పొన్నెకంటి సంగయ్య, నందిగామ కృష్ణ, తమ్మినేని వెంకట్రావు, నాగేశ్వరరావు, రంజాన్, అంగిరేకుల నరసయ్య, తుళ్లూరు నాగేశ్వరరావు, సురేష్, మహేందర్, వెంకన్న, బింగి రమేష్, శీలం గురుమూర్తి, తోటకూరి రాజు, రెంటాల శ్రీను, గంగాధర్, కట్టకోల వెంకన్న, పగిడికత్తుల నాగేశ్వరరావు, మూడు గన్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# ఈవిఎం వివి ఫ్యాట్ వేర్ హౌస్ వద్ద పటిష్ట భద్రత కొనసాగించాలి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల




**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 7 (మనం ప్రతినిధి):** ఈవిఎం, వివి ఫ్యాట్ వేర్ హౌస్ వద్ద పటిష్ట భద్రత కొనసాగించాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శనివారం కొత్తగూడెం ఆర్డిఓ కార్యాలయ ఆవరణ ప్రాంగణంలోని వివిపాట్, ఈవియం గోడౌన్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. తనిఖీలో ఈవిఎం, వివిఫ్యాట్ లు పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవియం గోదాం రక్షణ ఏర్పాట్లను తనిఖీ చేసి నివేదిక పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నుండి ఎల్ సంతోష్, సిపిఐ ఎం అన్నవరపు సత్యనారాయణ, బిజెపి లక్ష్మణ్ అగర్వాల్, సిపిఐ శ్రీనివాస రెడ్డి, బీఎస్పీ నుండి ఎర్రా కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.కోట్ల నిధులతో...

(మొదటి పేజీ తరువాయి)

ఎల్ఆర్ఎస్ నిధులు రూ.22 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నగర ప్రజల అవసరాల మేరకు వారు అడిగిన అన్ని పనులు చేయడం జరిగిందని, ఇంకా ఎక్కడ ఏమి అవసరమున్నాయో అధికారులు గుర్తించిన పనులన్నింటిని పూర్తి చేసేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు. అవసరం అయిన నిధులకు మించి ప్రభుత్వం నుండి మంజూరు చేయించి నగరాన్ని అభివృద్ధి పర్చడం జరిగిందన్నారు. నగరమంతటా ప్రతి డివిజన్లో అధునాతన విడిఎఫ్ టెక్నాలజీతో అద్భుతంగా సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, నగరం క్రమంగా విస్తరిస్తుందని, ప్రజలు ఇక్కడ నివాసం ఉండటానికి ఆసక్తి చూపుతున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, కార్పొరేటర్లు బుడిగెం శ్రీను, తోట గోవిందమ్మ రామారావు, మాటేటి అరుణ, ధనాల రాధ, చావా మాధురి, నాగండ్ల కోటి, దండా జ్యోతి రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ కె.వి.కె. శ్రీనివాస్ ఆర్.జె.సి, కృష్ణ, భీరెడ్డి నాగచంద్రా రెడ్డి, పగడాల నాగరాజు, కొమరయ్య, మేకల సుగుణ రావు, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపా రావు, కొప్పేర నరసింహరావు, మస్తాన్ పాల్గొన్నారు.

# పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

మొదటి స్థానంలో నిలిచిందని, గతంలో ఎప్పుడు లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవాని మంత్రి పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్లు కల్పించాలని ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. రోడ్డు, విద్యుత్ అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన అన్నారు. నగరానికి దూరంగా ఉన్న ప్రాంతం రేపు అభివృద్ధి లో భాగంగా హాట్ కేక్ అవుంతుందన్నారు. కామంచికల్ రోడ్డు వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి,గిరిజన సంక్షేమ శాఖ ఇఇ తానాజీ, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల్లేక..సంక్షేమానికి దూరం

(మొదటి పేజీ తరువాయి)

రేషన్ దుకాణాల్లో వేలిముద్రలు ఇవ్వాలని తెలిపింది. కొంత మంది మరణించినా కుటుంబసభ్యులు మాత్రం వారి పేర్లను రేషన్ కార్డుల నుంచి తొలగించకుండా అలాగే రేషన్ సరుకులు తీసుకుంటున్నారు. మరికొందరికి నకిలీ రేషన్ కార్డులున్నాయి. దీంతో వీటిని తొలగించేందుకు ప్రభుత్వం కేవైసీ ప్రారంభించింది. రేషన్ కార్డు నంబర్ ను, ఆధార్ సంఖ్యతో అనుసంధానించి అసలైన లబ్దిదారులను గుర్తిస్తోంది. త్వరలోనే రేషన్ కార్డుల లబ్ధిదారులందరి వివరాలను ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచనుంది. కేవైసీ ప్రక్రియ సెప్టెంబర్ 30 తో ముగుస్తుందని, ఆ తర్వాత దసరా, దీపావళి సమయంలో ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను మంజురు చేస్తుందని ప్రచారం జరిగింది. కేవైసీకి ఇంకా చివరి తేదీ అంటూ ఏమీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇంకా చాలా రోజుల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపింది. దీంతో కొత్త రేషన్ కార్డుల జారీపై మళ్లీ స్పష్టత కరువైంది. అయితే త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం లక్షల మందికి లబ్ధి చేకూర్చేలా కొత్త రేషన్ కార్డులను మంజురు చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దసరా ముందు గానీ, తర్వాత గానీ కొత్త రేషన్ కార్డుల విషయంపై ప్రభుత్వం అధికారిక ప్రకటన చేస్తుందని సమాచారం. దీనిపై కొద్ది రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# బి.టి రోడ్డు శంకుస్థాపన చేసిన ఎంఎల్ఏ కందాళ

**కూసుమంచి,అక్టోబర్ 7(మనం న్యూస్):** కూసుమంచి మండలంలో శనివారం 2 కోట్ల 60 లక్షలతో లింగారం తండా-గన్యా తండా , లింగారం తండా-గట్టుసింగారం బీటీ రోడ్డు నిర్మాణ పనులకు పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి శంకుస్థాపన చేసినారు. కూసుమంచి మండలం లింగారం తండాలో లింగారం తండా నుండి గన్యా తండా వరకు 90 లక్షలు, మరియు లింగారం తండా నుండి గట్టుసింగారం వరకు 1కోటి 70 లక్షలు, మొత్తం 2 కోట్ల 60 లక్షల రూపాయలతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి , ఈ సందర్భంగా కందాలకు ప్రజలు బ్రహ్మరథం పట్టినారు, పూల వర్షం కురిపించినారు, పూలదండలు వేసినారు, ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ శ్రీనివాస్ నాయక్, , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు



వేముల వీరయ్య , ఆసిఫ్ పాషా, సోషల్ మీడియా అధ్యక్షులు బాలకృష్ణ, రామ సహాయం బాలకృష్ణారెడ్డి, మల్లిడి వెంకటేశ్వరరావు, చాట్ల పరశురాం , భారీ మలుసురు ,ఆలీ, గంగ బండ తండ సర్పంచి కిషన్, కొక్కిరేణి సీతారాములు జిల్లాచెరువు ఎంపీటీసీ శ్రీనివాస్ ,సర్పంచ్ కొండా సత్యం, కొమ్ము వెంకటేష్ ,కొమ్ము అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు, మధ్యాహ్న భోజన కార్మికులకు బీపీ నాయక్ సంఘీభావం

**ఏన్కూరు, అక్టోబర్ 7(మనం న్యూస్):** తమ సమస్యల పరిష్కరించాలని గత 13 రోజులుగా సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులకు బిజెపి పార్టీ వైరా అసెంబ్లీ ఇంచార్జి బిపి నాయక్ సంఘీభావం తెలిపారు. శనివారం ఏన్కూరులో పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ ఆధ్వర్యంలో దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా బిపి నాయక్ మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ మహిళా సంక్షేమానికి, సాధికారికతకు దోహదం చేస్తుంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలను, మహిళా కార్మికులకు దారుణంగా మోసం చేస్తూ వాళ్ల కన్నీళ్ళకు కారణం అవుతున్నారన్నారు. కరోనా కష్ట సమయంలో ప్రతి ఇంటికి ఆరోగ్యపరంగా అన్ని విషయాల్లో చేదోడు వాదోడుగా ఉండే ఆశా వర్కర్లను, పసిపిల్లలకు కడుపు నింపే మధ్యాహ్న భోజన కార్మికులను బాధ పెట్టడం తగదని, వారి



న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని, వారికి కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, హెల్త్ కార్డులను, ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నరుకుళ్ళ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి గుగులోత్ శశికిరణ్, నాయకులు ఈశం రమేష్, నారాయణ, కృష్ణ, నవ్య తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పట్ల బిజెపి వైఖరి అమానుషం

**కారేపల్లి, అక్టోబర్ 7(మన న్యూస్):** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పట్ల బిజెపి చూపిస్తున్న వైఖరి అమానుషంగా ఉందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తన అధికారిక ఎక్స్ సామాజిక మాధ్యమంలో రాహుల్ గాంధీ చిత్రపటాన్ని రావణునిగా మార్ఫింగ్ చేసి పోస్ట్ చేయడం పట్ల అభ్యంతరం తెలిపారు. రాహుల్ గాంధీకి ప్రజలలో వస్తున్న మద్దతు భరించలేకనే భాజపా ఈ విధమైన చర్యలు చేపడుతుందన్నారు. దేశం కోసం కుటుంబాన్ని, తన జీవితాన్ని సైతం అర్పించిన వ్యక్తులుగా రాహుల్ గాంధీ కుటుంబం నిలిచిపోతుందని అటువంటి వ్యక్తిని ఈ విధంగా కించపరిచే విధంగా పోస్టులు పెట్టడం భాజపా నాయకత్వానికి సరైంది కాదన్నారు. దేశ ప్రజలందరూ గమనిస్తున్నారని, భాజపా మత రాజకీయాలు ఇక చెల్లవని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ కాబోతున్నారని అన్నారు. తక్షణమే మార్ఫింగ్ చేసిన రాహుల్ గాంధీ ఫోటోలను తొలగించి భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ వాంకుడోత్



గోపాల్ నాయక్, జిల్లా నాయకులు సురేందర్ మనియర్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

**కారేపల్లి, అక్టోబర్ 7(మన న్యూస్):** మండల పరిధిలోని భాగ్యనగర్ తండా డి.బి సెంటర్ కు చెందిన ఆటో డ్రైవర్ వాంకుడోత్ వెంకన్న(విక్రమ్) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం బిఆర్ఎస్ మండల నాయకులు అజ్మీరా వీరన్న 25 కేజీల బియ్యాన్ని వెంకన్న కుటుంబ సభ్యులకు దశ దిన కర్మలకు వితరణగా అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదెర్ల రామారావు, పొలిక సారయ్య, వాంకుడోత్ గిరి, ఆటో డ్రైవర్ ల సంఘం నాయకులు వాంకుడోత్ లక్ష్మన్, చందర్, శ్రీను తదితరులున్నారు .



## ఎర్రగడ్డ తండ పంచాయతీ భవన నిర్మాణానికి ఎంఎల్ఏ శంకుస్థాపన



**కూసుమంచి, అక్టోబర్ 7(మనం న్యూస్):** కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా గ్రామంలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కందాల ఉపేందర్ రెడ్డి రాగానే గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున స్వాగతం పలికినారు, ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల ఎంపీపీ బానోత్ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ అనసూర్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ,ఆసిఫ్ పాషా , డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ ,పడిశాల గోపయ్య, రామ్ కుమార్, జర్పుల శ్రీనివాస్ నాయక్, పి ఏ ,ఓ శ్రీనివాసరెడ్డి, మోరే ప్రశాంత్, సోషల్ మీడియా అధ్యక్షులు వడ్యా బాలకృష్ణ ,రామ సహాయం బాలకృష్ణారెడ్డి ,చాట్ల పరశురాం, మల్లేదు వెంకటేశ్వర్లు, కొక్కిరేణి సీతారాములు ,కొక్కిరేణి వీరస్వామి, జరుపుల బాలాజీ, కాసాని సైదులు , తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఈడి బల్బుల పంపిణీ కౌంటర్ ప్రారంభం



**కూసుమంచి,అక్టోబర్ 7(మనం న్యూస్):** కూసుమంచి మండల కేంద్రంలో ఏడిఈ ఆఫీస్ నందు ఈఆర్ఓ కౌంటర్ దగ్గర, ప్రభుత్వ సబ్సిడీ పైన ఇచ్చే ఎల్ఈడి బల్బుల డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ను ఏడిఈ కోక్యానాయక్ శనివారం ప్రారంభించారు. ఈ కౌంటర్ ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:30 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఏడిఈ తెలిపారు. బల్బులు కావలసిన వారు గత 3 నెలలలో ఏదైనా ఒక కరెంటు బిల్లును చూయించి రూ.12 వాట్స్- 4, రూ.7 వాట్స్-1 బల్బులను కేవలం రూ.125లకే, మూడు సంవత్సరాల వారంటీతో పొందగలరని తెలిపారు, 60 వాట్స్,100 వాట్స్ ఎర్ర (ఐసిఎల్) బల్బులు ఉన్న వారు కౌంటర్లో ఇచ్చి ఒక్కొక్క బల్బునకు రూ.10 తిరిగి పొందవచ్చునని ఏడిఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈఈ గ్రేస్ స్రుజన్,,ఎల్ ఐ ,హనుమంతరావు , ఎల్ ఎం బాలాజీ గుగులోతు, విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంచిపెట్టిన సర్పంచ్ కాసాని సైదులు



**కూసుమంచి,అక్టోబర్ 7(మనం న్యూస్):** కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామం లోని ,రేషన్ షాప్ -2 లోశనివారం నాడు గ్రామ సర్పంచ్ కాసాని సైదులు బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రం లోని మహిళలకు పండగ పూట కొత్త చీరలు ఇవ్వడం అనేది గొప్ప విషయం అని అన్నారు... ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కంచర్ల పద్మ, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మండవ వీరనాగులు, డీలర్ తిప్పర్తి సైదులు కంచర్ల వీరారెడ్డి , గ్రామ పెద్దలు , మహిళలు ,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమ తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం



**కారేపల్లి, అక్టోబర్ 7 (మన న్యూస్):** అన్నీ సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, గృహలక్ష్మి పథకం ఇంటి మంజూరు పట్టాలు, బతుకమ్మ చీరలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో మన రాష్ట్రంతో పోటీ పడలేని ప్రతిపక్షాలు ప్రభుత్వం పైన పసలేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి లేదు కాబట్టే 50 ఏళ్లు పాలించినా వారికి తెలంగాణ రాష్ట్రంలో ఆదరణ కరువైందని, మాయమాటలతో ప్రజల ముందుకు వస్తున్నారని వారికి ప్రజలే సరైన బుద్ధి చెప్తారు అన్నారు. మన రాష్ట్రంలో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవన్నారు. తెలంగాణలోని ప్రతీ కుటుంబం ప్రభుత్వ ఫలాలను అందుకుంటుందన్నారు. సీఎం కేసీఆర్ పాలనను ప్రజలు మళ్లీ, మళ్లీ కోరుకుంటున్నారని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావటం ఖాయమన్నారు. కళ్యాణలక్ష్మి పథకం ఆడపిల్లలు ఉన్న పేదలకు కేసీఆర్ ఇచ్చిన వరమని పేర్కొన్నారు. కులమతాలకతీతంగా అన్ని వర్గాలలోని పేదలకు లబ్ధిచేకూరేలా రూపొందించిన కళ్యాణలక్ష్మి పథకం ఆడపిల్లల పెళ్ళిళ్ళకు ఆర్థికంగా ఎంతగానో ఉపయోగపడుతోందని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఎంపీటీసీలు ఇమ్మడి రమాదేవి, జడల వసంత, శివరాత్రి పార్వతి, తహసీల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీఓ ఎం.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# మధిర ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవం

**మధిర, అక్టోబర్ 7 ( మనం న్యూస్):** తెలంగాణ రాకముందు మధిరలో ఇండోర్ స్టేడియం కు పునాది రాయి వేసినా ఎటువంటి నిర్మాణం పనులు కూడా ముందుకు సాగలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత స్టేడియం డిజైన్ మార్చి మధిర మున్సిపల్ ప్రజల సౌకర్యార్థం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ చొరవతో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కృషితో గ్రీన్ ఫీల్ మినీ స్టేడియం నిర్మాణ పనులు పూర్తిచేసుకుని శనివారం ప్రారంభోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ,కలెక్టర్ విపి గౌతం , సీపీ విష్ణు ఎస్ వారియర్ ముఖ్య అతిథులుగా పాల్గొని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలకు మానసిక ఆనందం తో పాటు శారీరక ఆనందం చాలా ముఖ్యం అని క్రీడలతో పిల్లలకు శారీరకం గా దృఢత్వం గా ఉంటారు అని, క్రీడల్లో ప్రావీణ్యం సాధించడం వల్ల ఉన్నత స్థాయికి వెళ్ళి మధిర ప్రాంతానికి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపును తీసుకొచ్చే విధంగా విద్యార్థులు కష్టపడాలని తెలియజేశారు. ఒక ప్రాంత అభివృద్ధి చెందింది అంటే దానికి అన్ని మౌలిక వసతులు ఉన్నప్పుడే అభివృద్ధి చెందిన ప్రాంతంగా గుర్తిస్తారని , అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సక్షేమ పథకాలు , దానివల్ల మధిర ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ కు కృతజ్ఞత గా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లతా జయకర్, మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి, ఎంపీపీ మెండెం లలిత, ఎర్రుపాలెం ఎంపీపీ దేవరకొండ శిరీష, ట్రైన్ కలెక్టర్, డీఈవో, ఎంఈఓ, మధిర మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శ్రీలం విద్యాలత వెంకటరెడ్డి, రెండో వార్డ్ కౌన్సిలర్ ఇక్బాల్, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు,అధికారులు , క్రీడ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# బిసి బంధు చెక్కుల పంపిణీ చేసిన జడ్పీ చైర్మన్



**మధిర, అక్టోబర్ 7(మనం న్యూస్):**మధిర ఎండిఓ ఆఫీసులో బీసీ బంధు చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్ రాజు , విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు బీసీ చేతివృత్తుల వారికి లక్ష రూపాయలు పూర్తి సబ్సిడీతో ఇవ్వడం బీసీలపై ముఖ్యమంత్రి కి ఉన్న ప్రేమ ఏమిటో మీ అందరికీ తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ,భవిష్యత్తు కాలంలో మరిన్ని పథకాలు రావాలంటే మధిర నియోజవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించినట్లయితే ఈ నియోజకవర్గానికి ఎంత అభివృద్ధి జరుగుతుందని, వేరే పార్టీ వారిని గెలిపిస్తే ప్రస్తుతం ఉన్న పరిస్థితులే పునరావృతం అవుతాయి. ఆ వ్యక్తి కుటుంబానికి మాత్రమే లాభం చేకూరుతుంది తప్ప మధిర నియోజవర్గ ప్రజలకు ఏమీ జరగదు కావున మీ అందరూ మీ ఓటు హక్కును వినియోగించుకున్న ముందు మధిరలో జరిగినటువంటి అభివృద్ధి పనులను ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలను బట్టి ఆలోచన చేసుకొని మీరు నన్ను ఆశీర్వదించాల్సిందిగా ముఖ్యమంత్రి కి అండగా ఉంటారని ఈ సందర్భంగా వారి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటల సాగుపై అవగాహన



**ఏన్కూరు, అక్టోబర్ 7(మనం న్యూస్):** మండల పరిధిలోని సూర్యతండా, ఇమాంనగర్ గ్రామాల్లో ఉద్యానవన పంటల సాగుపై రైతులకు ఏపిడి శ్రీదేవి అవగాహన కల్పించారు. ఇమామ్ నగర్ గ్రామంలో ఓ రైతు ఉపాధి హామీ క్రింద చేపట్టిన నిమ్మతోట సాగును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యానవన పంటలు సాగు చేసే వారికి చేయూతనిస్తుందని, పండ్ల తోటల సాగు వల్ల రైతులకు ఆదాయం వస్తుందన్నారు. గతంలో కంటే ప్రస్తుతం రైతులు పండ్ల తోటల సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారని ఏపిడి తెలిపారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ విస్తీర్ణం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ చిత్తలూరి సూరయ్య, టిఏలు, ఉపాధి హామీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పేరుపల్లిలో బతుకమ్మ చీరల పంపిణీ



**కారేపల్లి రూరల్, అక్టోబర్ 7 (మన న్యూస్):** మన రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ కానుక అందజేసే చీరలను శనివారం మండల పరిధిలోని పేరుపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాలకు సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. మహిళలందరూ గౌరవంగా జీవించాలని లక్ష్యంతో అనేక పథకాలను ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టి పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూక్యా నిరంజన్, వార్డుసభ్యుడు పెద్దబోయిన సురేష్,రేషన్ డీలర్ వీరభద్రం, ఐకెపి సభ్యురాలు కుమ్మరికుంట్ల లక్ష్మి, గ్రామస్తులు మంగు భాను, అక్తర్ తదితులు పాల్గొన్నారు.

## పాలేరు గడ్డ బహుజనుల అడ్డా

**బిఎస్పి పాలేరు డివిజన్ అధ్యక్షులు ఎన్నబోయిన రమేష్**



**తిరుమలాయ పాలెం, అక్టోబర్ 7(మనం న్యూస్) :** పాలేరు గడ్డ బహుజనుల అడ్డా అని,రానున్న ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి డాక్టర్ అల్లికా వెంకటేశ్వరరావు ని ఎస్సీ ఎస్టీ బీసీ బహుజనులు ఏకమై గెలిపించాలని బహుజన సమాజ్ పార్టీ పాలేరు డివిజన్ అధ్యక్షులు ఎన్నబోయిన రమేష్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9న గ్రామ గ్రామాన బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షిరాం 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు. 9న హైదరాబాదులో జరుగు వర్ధంతి సభకు పాలేరు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నల్లగట్టు శంకర్, ఎర్రయ్య యాదవ్, అశోక్, వీరయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు

# మానవ హక్కుల కౌన్సిల్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలుగా కొత్తపల్లి సరిత

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 7 (మనం న్యూస్):** జాతీయ మానవ హక్కుల కౌన్సిల్. (ఎన్.హెచ్.ఆర్.ఎస్) ఖమ్మం జిల్లా అధ్యక్షురాలిగా తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి సరితను శనివారం జాతీయ మానవ హక్కుల చైర్మన్ సంపత్ కుమార్ జనరల్ సెక్రెటరీ బి అరుణ్ కుమార్. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏం రవికుమార్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎంతో రాజకీయ అనుభవం కలిగిన కొత్తపల్లి సరిత పలు రాజకీయ పార్టీలలో కీలకమైన భాద్యత నిర్వహించి ప్రజాసేవలో ప్రజలతో మమేకమైన మంచి గుర్తింపు ఉన్న సరిత జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ లో భాగస్వామ్యం అవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో ఖమ్మం జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ అధ్యక్షురాలుగా ఎంపిక చేసినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో మానవ హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా తన వంతు కృషి వస్తానని ఆమె తెలిపారు. త్వరలో ఖమ్మం జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి కమిటీ సభ్యుల నియామకం జరుగుతుందని సరిత తెలిపారు.



మానవ హక్కుల కౌన్సిల్ ఖమ్మం జిల్లా అధ్యక్షురాలుగా ఎంపికైనందుకు వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

# అతిథి ఉపాధ్యాయులను ఆదుకోండి

.. కెమిస్ట్రీ లెక్చరర్ నల్లగట్ల కోటేశ్వరరావు

**కల్లూరు, అక్టోబర్ 07 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం తన మేనిఫెస్టో లో అనేక పథకాలకు శ్రీకారం చుట్టారని, ఇచ్చిన హామీలనే కాకుండా పరిస్థితులను బట్టి కొత్త జీవోలను జారీ చేస్తూ వినూత్నంగా అభివృద్ధి వైపు అడుగులు వేయిస్తున్నారని, రైతుబంధు, దళిత బంధు, బీసీలకు ,మైనార్టీలకు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా సమన్యాయంతో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, 5544 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ వారి కుటుంబాలలో ఆనందాన్ని నింపారని, అదేవిధంగా అతిథి ఉపాధ్యాయులుగా పనిచేస్తూ వయోభారంతో ఉద్యోగ అర్హత పరీక్షలకు వయసు దాటిపోయి వివిధ గురుకుల కళాశాలలో పనిచేస్తున్న అతిథి ఉపాధ్యాయులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కెమిస్ట్రీ లెక్చరర్ నల్లగట్ల కోటేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనిచేస్తేనే జీతం,లేకపోతే పస్తులు ఉండే పరిస్థితి అతిథి ఉపాధ్యాయులదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజువారి ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారికి రోజులతో సంబంధం లేకుండా కనీసం నెలవారి జీతం ఇవ్వాలని, సెలవుల సమయంలో కూడా జీతాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఒకే పనికి వేరు వేరు జీతాలు కాకుండా గురుకులాల్లో పనిచేస్తున్న అతిథి ఉపాధ్యాయుల అందరికీ సమాన వేతనాలు ఇవ్వాలని అన్నారు. మైనార్టీ గురుకులాలలో 37వేలు, మహాత్మ జ్యోతి బాపూలే గురుకులలో 27వేలు, ఎస్సీ, ఎస్టీ ,ట్రైబ్ గురుకులాల్లో 23 వేలు జీతాలు ఇస్తున్నారని అన్నారు. గురుకులాలన్నింటి లో పనితీరు ఒకటే ,కానీ జీతాలలో వ్యత్యాసం ఉందని,పెరిగిన ధరలు, రోజువారి ఉపాధ్యాయులుగా జీతం కుటుంబ పోషణకు కష్టతరంగా ఉందని అన్నారు. ఇన్ని సంక్షేమల



పథకాలను రాష్ట్రానికి అందించిన కెసిఆర్ ప్రభుత్వం అతిథి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారిని కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని, 12 నెలల జీతం ఇవ్వాలని, అన్ని అర్హతలు కోల్పోయి అతిథి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఉద్యోగులను ఆదుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన డా.కోట రాంబాబు

**ఎర్రుపాలెం, అక్టోబర్ 7(మనం న్యూస్):** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన కూరపాటి భాస్కర్ రావు ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం మధిర మండలం వంగవీడు గ్రామంలో దొండపాటి నాగలక్ష్మి ఇటీవలే అకాల మరణం పొందగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమాలలో డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వరరెడ్డి , ఐలూరి జనార్ధన రెడ్డి , బండి వెంకటేశ్వర్లు , ఐలూరి సత్యనారాయణ రెడ్డి , ఓబుల లక్ష్మారెడ్డి , మేకల రమేష్ , ప్రసాద్ , సురేష్ , కృష్ణ , తదితరులు ఉన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన చావా శివరామకృష్ణ

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 7 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని తిమ్మక్కపేట గ్రామనికి చెందిన పత్తి అశోక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుడు చావా శివరామకృష్ణ అట్టి కుటుంబాన్ని పరామర్శించారు. అశోక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాండల జెడ్పిటిసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో



రామసహాయం అరవింద్ రెడ్డి చావా శివరామకృష్ణన సుదర్శన్ .చలం పత్తి నాగేశ్వరరావు ఉన్నారు

## దళిత బంధు సర్వేను పరిశీలిస్తున్న ఎంపీపీ బీరవల్లి రఘు



**కల్లూరు అక్టోబర్ 07( మనం న్యూస్):** దళితబంధు సర్వేను ఎంపీపీ బీరవల్లి రఘు తన స్వగ్రామమైన యర్రబోయినపల్లిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో అత్యధిక దళితులు ఉన్నారని వారి సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరికి దళిత బంధు ఇస్తానని చెప్పడం నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమని ఉన్నారు. ప్రతి ఒక్కరి ఆర్థిక భరోసా కు దళిత బంధు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇంతటి అవకాశాన్ని మన నియోజకవర్గ ప్రజలు కు అందించిన స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ను మరల గెలిపించి నియోజకవర్గ, మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామస్తులు తమ నైపుణ్యాన్నికి తగిన యూనిట్ ను ఎంచుకొని మీ భవిష్యత్తుకు ఆర్థిక భరోసాకు పునాదులు వేసుకోవాలని సూచిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ నవీన్ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ...



**మధిర, అక్టోబర్ 7 (మనం న్యూస్):** మండల పరిధిలోని ఇల్లూరు గ్రామ సర్పంచ్ కోట రామారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరావు తో కలిసి గ్రామంలో శనివారం బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి దసరాకు మహిళలకు కానుకగా బతుకమ్మ చీరలు ఇస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జువాజీ రవి, మెట్టెల ప్రసాదు, దామా కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని వినతి



**కారేపల్లి రూరల్, అక్టోబర్ 7 (మన న్యూస్):** అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో భాగ్యనగర్ తండా గ్రామస్తులు తహసీల్దార్ వంకాయలు సురేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. అధికార పార్టీ నాయకులకు అవకాశం ఇవ్వకుండా లక్ష్మీ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ సింగరేణి మండల అధ్యక్షుడు గుగులోత్ హర్ష నాయక్, వినోద్, మహేష్, సురేష్, వీరు, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- హస్తం పార్టీతోనే సంక్షేమం సాధ్యమనే నమ్మకాన్ని కలిగించాలి
- నాయకులందరూ నియోజకవర్గంలోని ప్రతి గడపకూ తిరగాల్సిందే
- తెలంగాణ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం



**ఖమ్మం, అక్టోబర్ 7(మనం న్యూస్):** గడప గడపకూ కాంగ్రెస్ అనే కార్యక్రమం పేరుతో పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన అన్ని గ్రామాల్లోని ప్రజలకు ఆరు గ్యారంటీలను గురించి వివరించాలని తెలంగాణ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది. ఈసందర్భంగా నాయకులను ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ హస్తం పార్టీతోనే సంక్షేమం సాధ్యమమనే నమ్మకాన్ని ప్రతి ఒక్కరిలో కలిగించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గడపకూ ఖచ్చితంగా తిరగాలని సూచించారు. నియోజకవర్గ అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ గెలుపు ముఖ్యమన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషిచేయాలన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చాక కష్టపడ్డ ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తించి భవిష్యత్తులో మంచి గుర్తింపును ఇస్తుందని ఇందుకు తాను భరోసాగా ఉంటానని నాయకులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్, పార్టీ జిల్లా నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మండల పార్టీ అధ్యక్షులు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యశోద ఆసుపత్రి వైద్యసేవలు విస్తరించాలి

- జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు ప్రశంసనీయం...
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు ప్రభుత్వ వైద్య కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ దే....
- బీఆర్ యస్ లోకసభ పక్ష నేత, ఎంపీ నామ నాగేశ్వరరావు..
- మెడికల్ క్యాంప్ విజయవంతం..



**ఖమ్మం, అక్టోబర్ 7(మనం న్యూస్) :** ఖమ్మంలో యశోద గ్రూప్ ఆఫ్ హాస్పటల్స్ సేవలు విస్తరించాలని, జర్నలిస్టుల కు ఉచిత సేవలందించడం ప్రశంశనీయమని ఖమ్మం ఎంపీ లోకసభలో బీఆర్ యస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఖమ్మంలోని యశోద హాస్పటల్స్ సౌజన్యంతో ,ఖమ్మం ప్రెస్ క్లబ్ , టీయూడబ్ల్యూ జె (ఐజేయూ ) నగర కమిటీ ఆధ్వరంలో జర్నలిస్ట్ కుటుంబాలకు ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ శిబిరాన్ని నామ ప్రారంభించారు .ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైసా పాపారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నామ మాట్లాడుతూ ఖమ్మం నగరం అనేక రంగాలలో విస్తరించిందని, వైద్యం కోసం హైద్రాబాద్ కు పరిగెత్తే అవసరం లేకుండా ఇక్కడే అనేక మంది స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండటం మంచి పరిణామమని అన్నారు . ఇప్పటికే చుట్టుపక్కల ఉన్న సూర్యాపేట , మహబూబాబాద్ జిల్లాలతో పాటు పక్కనే ఉన్న ఏపీ నుంచి కూడా అనేక మంది రోగులు ఖమ్మం నగరానికి వైద్యసేవలు కోసం వస్తున్నారని అన్నారు . రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో తెచ్చేందుకు 32 జిల్లాల్లో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం ఒక గొప్ప మార్పు అన్నారు . ఇది వైద్యరంగంలో దేశంలోనే కొత్త ఒరవడిని నెలకొల్పిందన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె .రాంనారాయణ మాట్లాడుతూ యశోద హాస్పటల్స్ ప్రతిష్టాత్మకమైనవని , వారు ఎంతో గొప్పమనసుతో ఇక్కడ అవుట్ పేషంట్ సేవలు ప్రారంభించడం హర్షణీయమని అందుకు వారిని మనస్పూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు . ప్రత్యేకించి జర్నలిస్టుల కుటుంబాలకు ఉచిత టెస్టులు చేయడం అభినందనీయమని అన్నారు . ఉచిత టెస్టులతో పాటు జర్నలిస్టులకు ఏదైనా పెద్ద సమస్య వచ్చినపుడు యశోద వారు రాయితీతో వైద్య సేవలు అందించాలని కోరారు . ఇందుకు కృషి చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మైసా పాపారావు ,యశోద గ్రూప్ హాస్పటల్స్ జనరల్ మేనేజరు శ్రీనివాస్ రావు,ఖమ్మం మేనేజర్ నాగార్జున పలువురు డాక్టర్లు ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు . జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తాను నిరంతరం జర్నలిస్టులు అందుబాటులో ఉంటానని యశోద గ్రూప్ హాస్పటల్స్ లో వైద్యసేవలకు తనను సంప్రదిస్తే తగిన విధంగా సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు . అదే విధంగా తమ ఆంబులెన్స్ సూర్యాపేట –హైద్రాబాద్ హైవేలో ఎమర్జన్సీ కేసులు లిఫ్ట్ చేసేందుకు కట్టంగూర్ వద్ద నిరంతరం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు . సుమారు 20 మంది డాక్టర్లు ఖమ్మం సెంటర్లో అందుబాటులో ఉండి టెస్టులు చేసి వైద్య సేవలు అందిస్తారని అన్నారు . ఖమ్మం జిల్లాతోపాటు చుట్టుపక్కల ఉన్న భద్రాద్రి కొత్తగూడెం , సూర్యాపేట , మహబూబాబాద్ జిల్లాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఎంపీ నామ నాగేశ్వరరావును యశోద మెడికల్స్ క్లీనిక్ సెంటర్ అసిస్టెంట్ డాక్టర్, ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలిజిస్ట్ మణిశేఖరన్, మలక్పేట యశోద హాస్పటల్స్ జీఎం శ్రీనివాస్ చిదుర సన్మానించారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఇసిడి, టుడి ఎకో, బిఎండి, ఆల్ట్రా సౌండ్, జనరల్ పరీక్షలు చేశారు. కార్డియాలిజీ, ఆర్థో, గ్యాస్ట్రో, జనరల్, గైనికాలజిస్ట్ వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పటల్స్, మలక్పేట మేనేజర్ రఘు, యశోద మెడికల్ సెంటర్ సెంట్రల్ మేనేజర్ నాగార్జున, మేనేజర్ జాన్ బాబు, కార్పోరేట్ రిలేషన్స్ మేనేజర్ వాసు కిరణ్ రెడ్డి , ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర రాష్ట్ర నాయకులూ నేర్వనేని వెంకట్రావు , టీయూడబ్ల్యూ జె , (ఐజేయూ ) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు , ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ రావు , ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ , జిల్లా నాయకులు నలజాల వెంకట్రావు , ప్రెస్ క్లబ్ కార్యదర్శి గోపి, కోశాధికారి నామ పోరుషోత్తం , యూనియన్ జిల్లా నాయకులు మొహినుద్దీన్ , తాళ్లూరి మురళి , జనార్దనా చారి ,దిశా సాగర్ , నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్ రావు , నాయకులు అయ్యప్ప , కెవి ,మేడి రమేష్ ,డెస్క్ జర్నలిస్టులు నారాయణ రావు , కె ప్రసాద్ , బశ్వేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు .బీఆర్ యస్ నాయకులు నల్లమల వెంకటేశ్వర్రావు , తదితరులు పాల్గొన్నారు .



## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కాంతితో క్రాంతి

### డాక్టర్ పైడిపల్లి రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో సంఘీభావం



**కల్లూరు, అక్టోబర్ 07( మనం న్యూస్):** ప్రభుత్వ ధనాన్ని వృధా చేశారని, నిరాదరమైన ఆరోపణలతో అభియోగం మోపుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారని డాక్టర్ పైడిపల్లి రాధాకృష్ణమూర్తి అన్నారు. చంద్రబాబు తనయుడు నారా లోకేష్ పిలుపుమేరకు శనివారం మండల కేంద్రంలోని శ్రీ రాజయ్య మెమోరియల్ హాస్పిటల్ నర్సింగ్ హోమ్ అధినేత పైడిపల్లి రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలియజేస్తూ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు కొదమసింహం వంశీకృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ పైడిపల్లి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను ఐటీ రంగం, పరిపాలన దక్షత లో మచ్చలేని మహానేతగా పనిచేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేయడం దురదృష్టకరమన్నారు. తన పై మోపిన కేసు రోజు రోజుకి మారుతున్న తీరుతో స్వచ్ఛమైన తెల్ల కాగితం లా తిరిగి వస్తారని అన్నారు. ఆయన అభిమానులకు నిజాయితీ గల నేతగా నిరూపించుకోవడం తధ్యమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా గోపాలరావు, బోడెపుడి రమేష్ బాబు, ఆళ్ల వెంకటేశ్వరరావు, సంపసాల వెంకటకృష్ణ, ఎస్.కె ఖాసీం, ఫిరోజ్, నల్లగట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం

**ఏన్కూరు, అక్టోబర్ 7(మనం న్యూస్):** మండల పరిధిలోని ఇమామ్ నగర్ గ్రామంలో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి ఆంగోత్ సాంబ అనే వ్యక్తి ఇంట్లో ఐదు లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఇతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవి తెలిపారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది ఆనందరావు, రవి, రాజా, నరేష్ పాల్గొన్నారు. వీరిని ఎస్ఐ బాదావత్ రవి అభినందించారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తులతో నిరసన



**ఖమ్మం :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా కాంతితో క్రాంతి అనే కార్యక్రమంలో భాగంగా టిడిపి ఖమ్మం పార్లమెంటు కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 7 గంటల నుంచి 7 గంటల ఐదు నిమిషాల వరకు కార్యాలయంలోని లైట్లన్నీ ఆర్పి కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో కేతినేని హరీష్, కొండబాల కర్ణాకర్, మల్లెంపాటి అప్పారావు, చుండూరు రాజేశ్వరి, మందపల్లి రజినీ, నాగార్జున శ్రీనివాస్ మందపల్లి కోటి, మీగడ రామారావు, రాతికొండ అశోక్, రావెళ్ళ అనంతరామయ్య, కొలికొండ మురళి, కర్నాటి అశ్విని కుమార్, చిరుమామిల్ల రవి, నల్లమల రంజిత్, ఆర్య ప్రసాద్, నల్లమల శ్రీనివాస్, రేమల్ల వెంకన్న, పాలడుగు కృష్ణప్రసాద్, పాల్వంచ రామారావు, నాగేశ్వరరావు, చేతుల నాగేశ్వరరావు, తుల్లూరి మోహనరావు, బి.వి రాఘవులు, టీ.వీ రాజు, కర్నాటి సీతారాములు , చావా అజయ్, నాగేశ్వరరావు, కన్నేటి పృథ్వి, కూచిపూడి జై, నాగండ్ల లక్ష్మణ్, కొల్లు పూర్ణ, బైరు అప్పారావు, వడ్డురి బాబు,తాళ్లూరి నారాయణరావు,రామంజయ్య, నారపనేని శంకర్, చల్లగుండ్ల రమేష్, పూనాటి కోటి, చావా నరేందర్, తధితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు అవగాహన

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 7(మనం న్యూస్) :** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంపరిధిలో ఏదిలాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యం లో వన్యప్రాణుల వారోత్సవాలు భాగంగా అటవీ జంతువులను చంపడం నేరం, వాటి సంరక్షించాల్సిందని విద్యార్థులకు అటవీ శాఖ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పద్మశ్రీ వనజీవ రామయ్య పాల్గొన్నారు. విద్యార్థిలకు జంతువుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డిప్యూటీ రేంజర్ పి సురేష్ కుమార్, బీట్ ఆఫీసర్ హరికృష్ణ, మధు, ప్రధానోపాధ్యాయురాలు, విద్యార్థులు, గ్రామస్తులు నారపాటి రవి, వేర్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.

# మీకు అండగా నేనున్నా : నామ నాగేశ్వరరావు

**నా ఇంటి తలుపులు ప్రజల కోసం ఎప్పుడూ తెరిచే ఉంటాయి**
**ఎన్నికల సంగ్రామంలో కలసి కట్టుగా ముందుకు సాగుదాం**
**సమైఖ్యాౌగా మదన్ లాల్ ను గెలిపించుకుందాం**
**వైరాలో గులాబీ జెండా రెపరెపలు ఖాయం**
**వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే**
**సమిష్టిగా సమరశంఖం : రాములు నాయక్**
**గెలిపిస్తే కడుపులో పెట్టి చూసుకుంటా : మదన్ లాల్**
**జూలూరుపాడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములు నాయక్, అభ్యర్థి మదన్ లాల్ దిశా నిర్దేశం**



**జూలూరుపాడు, అక్టోబర్ 07(మనం న్యూస్)း** రానున్న ఎన్నికల సంగ్రామంలో అంతా కలసి కట్టుగా ముందుకు సాగి మదన్ లాల్ ను మంచి మెజార్టీతో గెలిపించు కుందామని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, వైరా నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి నామ నాగేశ్వరరావు నియోజకవర్గ ఓటర్లకు పిలుపునిచ్చారు. జూలూరుపాడు ఆర్కే కల్యాణ మండపంలో శనివారం పార్టీ మండల అధ్యక్షులు పొన్నకంటి సతీష్ అధ్యక్షతన జరిగిన పార్టీ జూలూరుపాడు మండల ముఖ్య కార్యకర్తలు సమావేశంలో నామ మాట్లాడారు. చిన్న చిన్న పొరపాట్లు సహజం ..నేను మీకు అండగా ఉన్నా.. వాటి సంగతి నేను చూసుకుంటాను..నా ఇంటి తలుపులు ఎప్పుడూ మీ కోసం తెరిచే ఉంటాయి.. అందరం సమైఖ్యాౌగా ప్రజా క్షేత్రంలోకి వెళ్లి, విజయ దుందుభి మోగిద్దామని నామ అన్నారు.బావ బామ్మర్దులు కలసి కట్టుగా ముందుకు సాగి, తిరుగులేని ఆధిక్యంతో మదన్ లాల్ గెలుపు తథ్యమన్నారు. ఎన్నికలప్పుడు వచ్చే కాంగ్రెస్, బీజేపీ లను నమ్మొద్దని, వారు చెప్పే గ్యారంటీలకు వారంటీ లేదని, వారు పాలించే రాష్ట్రాల్లో ఎక్కడా వాటిని అమలు చేయడం చాతకాని వారు ఇక్కడకు వచ్చి, మాయ, మోసపు మాటలు చెబుతున్నారని దుయ్యబట్టారు. గతంలో రైతు ఆత్మహత్యలు జరిగాయని, సంక్షేమమే లేకుండా ప్రజలు అష్ట కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. ఈ సారి ఎన్నికల్లో వైరా నుంచి బీఆర్ ఎస్ అభ్యర్థి అద్భుత మెజార్టీతో గెలిపించుకుని, వైరాలో గులాబీ జెండా రెపరెపలాడాలని పేర్కొన్నారు.రైతు బిడ్డగా నాకు ఇక్కడ మంచి మెజార్టీ ఇచ్చి పార్లమెంట్ కు పంపిస్తే రైతుల గురించి పార్లమెంట్ సాక్షిగా మాట్లాడానని అన్నారు. రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టానని చెప్పారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో దేశంలో ఎక్కడా జరగని అభివృద్ధి తెలంగాణా లో జరిగిందని, ఇది కొనసాగాలంటేమూడోసారి కేసీఆర్ ను మళ్లీ సీఎం చేసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల కురుక్షేత్రంలో అందరం సమిష్టిగా ప్రత్యర్థులపై సమరశంఖం పూరిద్దామని అన్నారు. సీఎం కేసీఆర్, ఎంపీ నామ నాగేశ్వరరావు దశ, దిశ నిర్దేశకత్వంలో ముందుకు సాగి వైరాలో గులాబీ జెండాను ఎగురవేద్దామన్నారు. ఈ సారి ఓటరు దేవుళ్ళ ఆశీస్సులు బీఆర్ఎస్ కే ఉన్నాయని, తప్పకుండా మదన్ లాల్ ను గెలిపించి, సత్తా చూపిస్తారని అన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణా మరింత పురోగమించాలంటే మళ్లీ కేసీఆర్ సీఎం గా రావాలన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు పర్యవేక్షణలో వైరాలో గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు. పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ ఎంపీ నామ నాగేశ్వరరావు నిర్దేశకత్వం..ఓటరు దేవుళ్ళ ఆశీస్సులు, సహాయ సహకారాలతో వైరా లో గెలుస్తానని అన్నారు. వా మధ్య పొరపొచ్చాలు ఏమీ లేవని, నన్ను గెలిపిస్తే మిమ్మల్ని అందర్నీ కడుపులో పెట్టుకొని పని చేస్తానని అన్నారు. సామాన్యులకు న్యాయం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, కేసీఆర్ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టాలని వేడుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు,పార్టీ జిల్లా నాయకులు ఎల్లంకి సత్యనారాయణ ,జెడ్పిటిసి భూక్యా కళావతి ,ఎంపిపి లావణ్య సోని,దిశ కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ ,మాజీ ఎంపీపీ మూడు చిట్టిబాబు ,రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ ఏదళ్లపల్లి వీరభద్రం , పార్టీ జిల్లా నాయకులు పోలుదాస్ కృష్ణమూర్తి , చావా వెంకట రామారావు, దుద్దుకూరి నాగేశ్వరావు, కాజా రమేష్, లకావత్ గిరిబాబు, రోకటి సురేష్, చౌడం నరసింహా రావు, కొడెం సీతాకుమారి , నున్నా రంగారావు, వేల్పుల నరసింహారావు, తేళ్ళ శ్రీనివాస్ రెడ్డి , మల్లెల నాగేశ్వరావు, శిరంశెట్టి అన్వేష్, సాయిని శ్రీనివాసరావు ,ఎం .నాగేశ్వరరావు, సాయిల నాగేశ్వరరావు, మద్దెబోయిన నాగరాజు , నిమ్మలూరి కనకయ్య , ఫణితి వెంకటేశ్వర్లు, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు , గ్రామ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు .

నామకు బ్రహ్మ రథం

ఈ సందర్భంగా జూలూరుపాడు లో నిర్వహించిన భారీ ర్యాలీలో ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములు నాయక్, అభ్యర్థి మదన్ లాల్ పాల్గొన్నారు. ప్రజలు భారీగా హాజరై బ్రహ్మరథం పట్టి, పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. చైతన్య రథంపై ఉండి నామ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఆయన వెన్నంటే పార్టీ శ్రేణులు ముందుకు కదిలాయి.

**గ్రామ, మండల నేతలతో నామ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం**

ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు గ్రామాల వారీగా బూత్ స్థాయిలో ఎన్నికల సరళిపై సమీక్షించారు. ఆయా గ్రామాల్లో గతంలో పార్టీకి వచ్చిన ఓట్లు, ఇప్పుడు ఏ విధమైన కృషి చేయాలి.. మెజార్టీ ఎలా సాధించాలన్న అంశాలపై దృష్టి పెట్టి, సమీక్షించి, గ్రామ , మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

# గోదావరి ప్రవాహనికి కొట్టుకు పోయిన రోడ్డు

**పట్టించుకోని ఆర్ అండ్ బీ అధికారులు**

**బూర్గంపహాడ్, అక్టోబర్ 7(మనం న్యూస్)း** బూర్గంపాహాడ్ మండల కేంద్రంలో జూలై నెలలో వచ్చినటువంటి గోదావరి వరదల కారణంగా బుర్గంపహాడ్ గ్రామం వేలేరు గ్రామాల మధ్యలో ఉన్న ఆర్అండ్బి రహదారి కొంతమేర కొట్టుకుపోయింది. ఈ రోడ్డు మార్గం నుండి వందలాది వాహనాలు రాకపోకలు జరుగుతూ ఉంటాయి. ఈ రోడ్డు వెంబడి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయవలసి వస్తుందని ప్రయాణి కులు పేర్కొంటున్నారు. గోదావరి వరదలు వచ్చి రోడ్ పాడయిపోయి రెండు నెలలు దాటినా ఈ సమస్యపై అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు స్పందించిన దాఖలాలు లేవు. తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు బూర్గంపహాడ్, టూ కుక్కునూరు రోడ్ గోదావరి వరదల కారణంగా కొట్టుకుపోయిన రహదారిని పునర్నిర్మానం చేయాలని వాహనదారులు, గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.



## కోర్టు భవనాన్ని పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి



**దమ్మపేట, అక్టోబర్ 7(మనం న్యూస్)း** ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చొరవతో దమ్మపేటలోని కోర్టు భవనాన్ని శనివారం జిల్లా న్యాయమూర్తి వసంత్ పటేల్ శని వారం పరిశీలించారు. దమ్మపేటలోని ఎస్సి హాస్టల్ భవనాన్ని కోర్టు కోసం ఏర్పాటు చేసి పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేసారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా న్యాయమూర్తి వసంత్ పటేల్ , ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని త్వరలోనే కోర్టును ప్రారంభిస్తామని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు ను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ పాకాలపాటి శ్రీను, మాజీ ప్రెసిడెంట్ ఎంవి రాజేందర్ ప్రసాద్, ఏసిపి వెంకటేష్, కార్యదర్శి బొర్రా వెంకట్ రావు, జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు,సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ దారా యుగంధర్,స్థానిక న్యాయవాదులు గోంది మురళి మోహన్, కాలం సంధ్య రాణి,భుష మరేష్ రావు, కె. అరుణ కుమారి,నల్లగట్ల విజయ్ కుమార్,పబ్లిక్ ప్రస్క్యుటర్ రాజా రావు,బాలు, సిఐ కరుణాకర్, ఎస్ఐ రవి, జలగం వాసు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో వెనుకబడిన గాంధీనగర్

**... ఇంకా కరెంటు స్తంభాల కోసం ఎదురుచూపులు**

**.. మట్టి రోడ్లయినా వేయాలని వేడుకోలు**



**బూర్గంపహాడ్,అక్టోబర్ 7 (మనం న్యూస్)း** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతీ లో గల గాంధీనగర్ అభివృద్ధికి ఆమడదూరంలో ఉంది. మోకాళ్ళ రాములు, రాపాక పొందయ్య వీధి, షకీనా ప్రార్ధన మందిరం పక్క వీధి, లో స్తంభాలు లేక కర్రలని కరెంటు స్తంభాలా వాడుతున్నారు. 40 సంవత్సరాలు నుంచి ఎన్నోసార్లు రోడ్డు శాంక్షన్ అయిందని మీకు కరెంటు స్తంభాలు వస్తున్నాయని అధికారులు చెప్తున్నారు. కానీ రోడ్లు రాలేదు, స్తంభాలు రాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాంధీనగర్ లో 40 సంవత్సరాల్లో ఎన్నోసార్లు మంజూరైన రోడ్లు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నిస్తున్నారు. కరెంటు స్తంభాలు వస్తున్నాయి, స్తంభాల కావలసినవారు ఎమ్మెల్యే వాట్సాప్ గ్రూప్ కి మెసేజ్ పెట్టండి అన్నారు. ఎన్నో సార్లు పెట్టెము, తరువాత ఏమైంది..?గాంధీనగర్ ప్రజలంటే ఎందుకు అంత చిన్నచూపు అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మాకు రోడ్లు, కరెంటు స్తంభాలు వేయాలని కోరు తున్నారు.

## దసరా పండుగ కానుకగా బతుకమ్మ చీరల పంపిణి



**బూర్గంపహాడ్, అక్టోబర్ 7 (మనం న్యూస్)း** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచు లకు ఇస్తున్న దసరా కానుక చీరలను ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ కానుకగా మహిళలకు బతుకమ్మ చీరలను అందిస్తున్నదన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మహిళలు రాష్ట్రంలో అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, స్థానిక సర్పంచ్ సిరిపురపు స్వప్న, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గోనెల నాని పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేయడంలో కేసీఆర్, మోడీ దొందు దొందే

- అక్టోబర్ 10న ఖమ్మంలో నిరుద్యోగ ర్యాలీకి తరలిరండి
- డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల. రమేష్ పిలుపు
- రఘునాదపాలెం మండలంలో డి.వై.యఫ్.ఐ ర్యాలీ కరపత్రం ఆవిష్కరణ



**రఘునాదపాలెం, అక్టోబర్ 07(మనం న్యూస్):** యువతీ యువకుల,నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి అక్టోబర్ 10న ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రదర్శన ప్రారంభమై పాత కలెక్టరేట్ వద్ద ధర్నా జరుగుతుందని జయప్రదం చేయాలని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల. రమేష్ యువతకు పిలుపునిచ్చారు. స్థానిక రఘునాదపాలెం మండలంలో జింక్కలతండ గ్రామంలో ర్యాలీ, ధర్నా కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చింతల.రమేష్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్స్,జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఇవ్వకుంటే కేసీఆర్ ప్రభుత్వ పతనం ఖాయమని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కేసీఆర్ ప్రభుత్వాని హెచ్చరించారు. పోరాడి తెచ్చుకున్న స్వరాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా కేసీఆర్ నిరుద్యోగులకు ఉరి తాళ్లు వేస్తున్నారన్నార ం.మా నిధులు,నియకమాలు మాకే తెలంగాణ స్వరాష్ట్రం వస్తే వస్తాయని నాడు పోరాడితే, తొమ్మిది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల ఆశలను ఆడిఆశాలు చేసిందని, తెలంగాణ వచ్చకకూడ నిరుద్యోగుల ఆత్మహత్యలు ఆగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి బూటక మాటలు చెప్పి ప్రభుత్వ రంగా సంస్థలను కార్పొరేట్లకు చిల్లర సరుకులను అమ్మినట్లు అమ్ముతున్నారని విమర్శించారు. గత 45 ఏళ్లలో ఎన్నడూ లేని రీతిలో అధిక స్థాయిలో నిరుద్యోగా పెరిగిందని గణాంకాలు చెబుతున్నాయని భారతదేశానికి యువత ఒకటే ప్రధానమైన ఆస్తి అని అటువంటి ఆస్తి వృధాగా పడి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగా సంస్థలను కాపాడుకోవాలన్నారు. నిరుద్యోగుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నా యని ఈ ఆత్మహత్యలన్నీ మోడీ, కేసీఆర్ ప్రభుత్వ హత్యలేన్నారు. .వెంటనే కేసీఆర్, మోడీ నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్లను ప్రకటించి, తెలంగాణలో అన్ని శాఖలలో ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ని విడుదల చేయాలని,నిరుద్యోగ భృతిని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి పలు డిమాండ్ల సాధన కోసం ఖమ్మం లో జరిగే ప్రదర్శన ర్యాలీని నిరుద్యో గులు, విద్యార్థులు,విద్యావంతులు, మేధావు లు అభ్యుదయవాదులు ,వామపక్షవాదులు జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు షేక్. షరీఫ్,నాయకులు షేక్. ఇమామ్, షేక్.అబ్దుల్,రహీమ్, ఖదర్, కారిం , మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యూ పి ఎస్ జిఎం స్పోర్ట్స్ క్రీడా పోటీలు ప్రారంభం

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 7 (మనంప్రతినిధి):** కొత్తగూడెం ఏరియాలో 2023-24 సంవత్సరం డబ్ల్యూ పి ఎస్ జిఎం స్పోర్ట్స్ లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ రుద్రంపూర్ నందు రీజనల్ గేమ్స్ కబడ్డీ మరియు బాల్ బ్యాట్మెంటన్ క్రీడ పోటీలను కార్పొరేట్ ఏరియా వారికి మరియు కొత్తగూడెం ఏరియా వారికి మధ్య నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్సనల్ మేనేజర్ మరియు డబ్ల్యూ పి ఎస్ జిఎం చీఫ్ కోఆర్డినేటర్ బి.శివ కేశవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీలలో పాల్గొన్నవారు క్రీడాస్ఫూర్తితో మరియు స్నేహపూర్వక పాల్గొని క్రీడలను ఆడాలని ఆటను ఆస్వాదించవలసిందిగా తెలియజేశారు. మరి ముఖ్యంగా కంపెనీ లెవెల్ మరియు కోల్ ఇండియా లెవెల్ లో జరుగు కబడ్డీ పోటీలలో పాల్గొని కొత్తగూడెం మరియు కార్పొరేట్ ఏరియాలకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. రీజినల్ కబడ్డీ పోటీలో కార్పొరేట్ వారు 27-23 నిష్పత్తిలో కొత్తగూడెం ఏరియాపై గెలుపొందడం జరిగింది. అలాగే బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో కార్పొరేటర్ వారు 2-0 నిష్పత్తితో కొత్తగూడెం ఏరియాపై గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ ప్రెసిడెంట్ పాలడుగు శ్రీనివాస్, కార్పొరేట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ పోస్ట్ నైట్ సీనియర్ పిఓ మజ్జి. మురళి, యూనియన్ ప్రతినిధులు టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, స్పోర్ట్స్ సమన్వయకర్త కొత్తగూడెం ఏరియా సిహెచ్.సాగర్, జనరల్ కెప్టెన్ రాజశేఖర్, బన్ను, శ్రీనివాస్ రెడ్డి, నిమ్మల రాజు, గౌస్, ప్రేమ్, మహేష్ మరియు ఇతర క్రీడ సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పథకాలను గడపగడపకు ప్రచారం చేస్తున్న సున్నం నాగమణి

**అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 7 (మనం న్యూస్ ):** మండలంలోని మర్రిగూడెం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వనమా గాంధీ అధ్యక్షతన జడ్పిటిసి ములకలపల్లి టి పి సి సి మెంబర్ సున్నం నాగమణి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభయహస్తం, 6 గ్యారెంటీ కార్డును గడపగడపకు తీసుకెళ్లారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీ కార్డును అమలు చేస్తామని చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ మాటల్లో ఆరు హామీలు ప్రకటించటం జరిగిందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపిస్తే ఆ హామీలు కూడా నెరవేర్చుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్సా మాధవరావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఇనపనూరి జమలయ్య, వీరబోయిన వెంకటేశ్వర్లు, జంగిల్ బిక్షమయ్య, బట్టు నరసింహారావు వీరబోయిన నాగేశ్వరరావు రోడ్డ రాజు, వీరబోయిన వెంకన్న, నరసింహారావు, బట్టు వెంకట రామారావు, బట్టు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# గత హామీలను గాలికొదిలిన కేసీఆర్

**...సిపిఎం జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు**



**నేలకొండపల్లి, అక్టోబర్ 7(మనం న్యూస్) :** ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను గాలికొదిలేసారని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గూడవర్తి నాగేశ్వరరావు విమర్శించారు. శనివారం మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు మూడెకరాల భూపంపిణీ, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, నిరుద్యోగులకు జీవన భృతి వంటి హామీలను విస్మరించిన ముఖ్యమంత్రి రానున్న ఎన్నికల్లో దళితులు పేదలను ఏ విధంగా ఓట్లు అభ్యర్థిస్తారని ప్రశ్నించారు. గత ఎన్నికల హామీలను మరచిన కెసిఆర్ కొత్త హామీలతో ఎన్నికలకు వస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వామపక్షాలతో కలిసి పోటీ చేయనున్నామని బిజెపికి వ్యతిరేకంగా కలిసి వచ్చే పార్టీలతో ముందుకు సాగుతామన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అధికార పార్టీ నేతలకి గృహలక్ష్మి పథకం మంజూరు చేసి పేదల పట్ల వివక్ష చూపిస్తున్నారని మండిపడ్డారు. నిరుపేదలైన లబ్ధిదారులు గుడిసెలు, రేకుల ఇళ్లలో నివాసం ఉంటున్నా గృహలక్ష్మి పథకం క్రింద ఇల్లు మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. గృహలక్ష్మీ పథకంలో పేదల పట్ల ప్రభుత్వం చూపిస్తున్న వివక్షతకు వ్యతిరేకంగా పేదలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఎలమద్ది వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, సీనియర్ నాయకులు రచ్చ నరసింహారావు, మందడపు మురళీకృష్ణ, కట్టెకోల వెంకన్న, ఎలమద్ది లెనిన్, రాసాల నవీన్, పుసులూరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ పెయింటింగ్ వర్కర్ల ర్యాలీ

**దమ్మపేట, అక్టోబర్ 7(మనం న్యూస్) :** దమ్మపేట హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో శని వారం ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ ముజాయిద్దీన్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు తంగెళ్ళమూడి శివకృష్ణ, బెజవాడ రాము, కోకిలంపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హౌస్ పెయింటింగ్ లో పని చేస్తున్న కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారికి ప్రభుత్వం నుంచి బ్యాంకు ద్వారా రుణ సదుపాయాలు కల్పించాలని వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో దళితులకు దళితబంధు ఇవ్వాలని గిరిజనులకు గిరిజన బంధు బీసీలకు బీసీ బంధు ఇవ్వాలని డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని సొంత స్థలం ఉంటే గృహ లక్ష్మీ పథకం వాళ్ళకి వర్తింపచేయాలని రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వాలని కోరారు. స్థానిక ఎస్ఐని కలిసి యూనియన్ నియమ నిబంధనలు తెలపాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు సున్నం వినోద్. కోటి .మాధవరావు .సర్వేశ్వరరావు. నద్ది సత్యనారాయణ. మోహనరావు .శ్రీను .వెంకటేష్. రాము. తదితర పెయింట్ కార్మికులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ కి తోడ్పాటుగా నిలుస్తామని యువత వెల్లడి

**... విజయ్ గాంధీని మర్యాదపూర్వకంగా కలిసిన గొందిగూడెం యువత**

**బూర్గంపహాడ్, అక్టోబర్ 7 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల మాజీ జెడ్పీటీసీ పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బట్టా విజయ్ గాంధీ వెంట మేము సైతం అంటూ గొందిగూడెం పంచాయితీకి చెందిన పలువురు స్థానిక యువకులు, గ్రామస్తులు, అభిమానులు శనివారం మర్యాద పూర్వకగా కలిశారు. ఈ సందర్భంగా యువత వెల్లడిస్తూ రాబోయేరోజుల్లో విజయ్ గాంధీ ఆలోచనలకు అండగా అడుగులో అడుగుగా తోడ్పాటుగా నిలుస్తామని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజయ్ గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మీద అభిమానం, నా మీద వున్న నమ్మకంతో మీరందరూ నాకూ తొడుగా వుంటే ఎన్నికలు వచ్చిన ప్రత్యర్థి ఎవరు వున్నా ఢీ కొట్టడానికి తాను సిద్ధంగా వున్నానని అన్నారు.



# సంస్థ పరిరక్షణ ధ్యేయంగా ఎన్నికలు ఉండాలి

## ...ఐఎఫ్టియు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు



**ఇల్లందు, అక్టోబర్ 07 (మనం న్యూస్):** సింగరేణి సంస్థలో ఎన్నికలు కార్మికుల కార్మిక సంఘాల మనుగడ లేకుండా చేసేందుకు పూను కొని కార్మిక సంఘ చట్టబద్ధ హక్కులను హరించి వేస్తూ బావులను ప్రైవేటీకరణ చేస్తున్న ప్రభుత్వం,యాజమాన్యాలకు గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు అడ్డుకోలేకపోతున్నాయని గోదావరి లోయ బొగ్గగని కార్మిక సంఘం (జి ఎల్ బి కే ఎస్) అధ్యక్షులు సాధినేని వెంకటేశ్వరరావు అన్నారు.జి ఎల్ బి కే ఎస్ జనరల్ సెక్రటరీ జే.సీతారామయ్య,రాష్ట్ర ఆర్గనై జింగ్ సెక్రటరీ బయ్యా వరప్రసా ద్,నాయకులు యశ్వంతరెడ్డి లతో కలిసి సాధినేని హైదరాబా దులో ఎన్నికల నామినేషన్ శనివారం దాఖలు చేశారు. ఆర్.ఎల్.సి కార్యాలయంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నిగ్ అధికారి సునీల్ కుమార్ సాహుకు నామినేషన్ పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కార్మిక సంఘాల చట్టబద్ధమైన హక్కుల పరిరక్షణ కోసం కోడ్ ఆఫ్ డిసిప్లేన్ సవరించా లని ఎన్నికల ద్వారా కార్మిక ప్రయోజనాలు సమస్త పరిరక్షణ చేసే విధంగా ఉండాలని సాదినేని అన్నారు.° ంగరేణిలో గుర్తింపు సంఘ ఎన్నికలు రెండు సంవత్సరా ల కాలపరిమితితో 1998లో వచ్చా యని దానిని 4 ఏండ్లకు ఇష్టారా జ్యంగా చేస్తూ ఇప్పుడు 6 ఏండ్ల కాలం గడిపారని విమర్శించారు. యాజమాన్యం తమ అవసరాలకు కోసం ఎన్నికల కాల పరిమితిని పెంచి వేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల పేరుతో గెలిచిన కార్మిక సంఘాలు మిగిలిన కార్మిక సంఘా లను మనుగడ లేకుండా చేసేందు కు చట్టవ్యతిరేకంగా రూపొందించా రని ఇందులో భాగంగా కార్మిక సంఘాలకు సభ్యత్వం చేర్పించు కొనే అవకాశం లేకుండా, మీటింగు పెట్టే అవకాశం లేకుండా చేస్తున్నార ని ఆయన వివరించారు. కార్మిక సంఘాల చట్టం ప్రకారం యూనియ న్ సభ్యత్వాన్ని యాన్యువల్ రిటరన్స్ లను కార్మిక శాఖకు ప్రతి సంవత్సరం ఇవ్వాలని ఈ అవకాశం లేకుండా సింగరేణిలో గెలిచిన సంఘాలు యాజమాన్యంతో కలిసి కార్మిక సంఘాల చట్టాన్ని ఉల్లంఘించడం జరుగుతుంద న్నారు.° ంగరేణి ఎన్నికల షెడ్యూల్ కు ముందే కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రజాస్వామికమైన పద్ధతుల్లో మార్చాలని కోరినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత ఎన్నికల షెడ్యూల్ 30 న ఇవ్వాల్సిన డ్రాఫ్ట ఓటర్ లిస్టు కానీ కార్మిక సంఘాల అభిప్రా యాలను కానీ తీసుకొనబడ లేదని,3న ఇవ్వాల్సిన ఫైనల్ ఓటర్ జాబితాను అర్హత కలిగిన కార్మిక సంఘాలకు ఇవ్వకుండానే నామినేషన్ల ప్రక్రియను పూర్తి చేయటాన్ని అప్రజాస్వామిక మైందని ఆయన స్పష్టం చేశారు.

# రీజినల్ స్థాయి లాన్ టెన్నిస్ బాస్కెట్ బాల్ క్రీడా పోటీలు ప్రారంభం

## స్ట్రక్చర్ ట్రైనింగ్ ను ప్రారంభించిన జిఎం జాన్ ఆనంద్
## 19 మంది బదిలీ వర్కర్స్ లకు జనరల్ మజ్దూర్గా పదోన్నతులు



**ఇల్లందు, అక్టోబర్ 07 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వర్క్ పీపుల్ స్పోరట్స్ గేమ్స్ అసోషియేషన్ ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో రీజినల్ స్థాయి లాన్ టెన్నిస్ బాస్కెట్ బాల్ క్రీడ పోటీలను శనివారం ఏరియా జి.యం. జాన్ ఆనంద్ స్థానిక వై.సి.ఓ.ఎ క్లబ్ సింగరేణి స్కూల్ గ్రౌండ్నందు ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ ఈ రీజినల్ స్థాయిపోటీలలో ఇల్లందు ఏరియా మరియు మణుగూరు ఏరియా క్రీడకారులు పాల్గొని ఇందులో ప్రతిభను కనపరచిన క్రీడకారులను కంపెనీ లెవెల్ కు ఎంపిక చేసి పంపుతారని, ఆటలపై ఆసక్తి పెంచుకొని ఎంతో మంది తమలోని ప్రతిభను కనపరచి ఉన్నత శిఖరాలను అందుకున్న వారిని స్పూర్తిగా తీసుకోని ఎదగాలని, క్రీడలలో గెలుపు ఓటములని సమాంతరంగా భావించడం అలవాటు చేసుకున్నవారు నిజజీవితంలో వచ్చే కష్టాలు సుఖాల ద్వారా వచ్చే భయాన్ని జయించుట అలవాటు అవుతుందని అన్నారు. కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షులు పి.శ్రీనివాసు, డీజీఎం (పర్సనల్) జి.వి.మోహన్ రావు,సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్, టిఅసిస్టెంట్ స్పోరట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లీ, క్రీడల సమన్వయ కర్త బాలాజీ, క్రీడాకారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

**స్ట్రక్చర్ ట్రైనింగ్ ను ప్రారంభించిన జి యం జాన్ ఆనంద్**

ఇల్లందు ఏరియా లోని మైన్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ నందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ స్ట్రక్చరల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్ట్రక్చర్ ట్రైనింగ్ 12 రోజులపాటు ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లకు నిర్వహించడం జరుగుతుందని,ఈ ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల పాత్ర సింగరేణి సంస్థ నందు ముఖ్య భూమిక పోషిస్తుందని, వారికి సింగరేణి సంస్థ కాలాను గుణంగా మారుతున్న టెక్నాలజీ పై అవగాహన కల్పించుటకు, ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఈ ట్రైనింగ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పంజాల శ్రీనివాస్,ఎం.వి.టి.సి మేనేజర్ మహేష్,సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి వివిధ గనులు, విభాగాల సూపర్వైజర్లుపాల్గొన్నారు.

**ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వులు అందజేత**

ఇల్లందు ఏరియా లోని వివిధ గనులు విభాగాలలో పని చేస్తున్న 19 మంది బదలీ వర్క్ లకు శనివారం ఏరియా జియం జాన్ ఆనంద్ జనరల్ మజ్దూర్ గా పదోన్నతుల ఉత్తర్వులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం పర్సనల్ జి.వి.మోహన్ రావు, డిజియం సర్వే బాలాజీ నాయుడు, డిజియం సివిల్ రవికుమార్, ఇతర అధికారులు యూసఫ్, మధుబాబు ఉద్యోగులు పాల్గొనారు.

**ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు సన్మానం**

సింగరేణి ప్రభావిత ప్రాంతాల ను అభివృద్ధి చేయడమే కాకుండా సమీప గ్రామాల నిరుద్యోగ యువత ప్రభుత్వ కొలువులు సాధించేందుకు సింగరేణి సంస్థ అన్ని విధాల ప్రోత్సహిస్తుందని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ పేర్కొన్నారు. శనివారం జీఎం కార్యాలయ ఆవరణలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన యువకులను వారు అభినందించి సన్మాన్నించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, డిజియం పర్సనల్ జి.వి.మోహన్ రావు, డిజియం సర్వే బాలాజీ నాయుడు, డిజియం సివిల్ రవికుమార్, ఇతర అధికారులు యూసఫ్, మధుబాబు ఉద్యోగులు పాల్గొనారు

# కొమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రేగా కాంతారావు



**మణుగూరు :** మణుగూరు మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన కొమరం భీం విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తున్నదని ఆయన అన్నారు, జల్, జంగిల్ జమీన్ కోసం పోరాడిన ఆదివాసి సమరయోధుడు కొమరం భీం ఆశయాలను పోడు పట్టాల పంపిణీతో సీఎం కేసీఆర్ సహకారం చేశారని ఆయన అన్నారు, ఆదివాసుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుంది అన్నారు .సెంట్రల్ లైటింగ్ తో నూతన శోభమణుగూరు మండలం లో బి టి పి ఎస్ సి ఎస్ ఆర్ నిధులతో సుమారు 82 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అంబేద్కర్ సెంటర్ నుండి టెలిఫోన్ ఎక్స్చేంజ్ వరకు సెంట్రల్ లైటింగ్ మరియు డివైడర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకించి పట్టణాలు సుందరీ కరణ వైపు అపూర్వమైన కార్యచరణ చేస్తున్నది అందులో భాగమే ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు అన్నారు సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ నాయకత్వంలోని మున్సిపాలిటీలు పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు,

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

## తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే
## డాక్టర్ చందా సంతోష్ కుమార్



**మణుగూరు, అక్టోబర్ 7 (మనం న్యూస్) :** మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్ నుండి సురక్ష బస్టాండ్ వరకు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీలతో పినపాక నియోజకవర్గ కన్వీనర్ , టిపిసిసి సభ్యులు డాక్టర్ చందా సంతోష్ కుమార్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం 6 గ్యారెంటీ, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వాటిని అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి స్కీమ్ పథకం మహిళలకు ప్రతి నెలా రూ. 2,000 సాయం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500కే వంట గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పథకం కింద రైతులు, కౌలురైతులకు ఏటా రూ. 15,000 పంట పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000 సాయం, వరి పంటకు ప్రతి క్వింటాల్కు రూ. 500 బోనస్, గృహజ్యోతి పథకం ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు పథకం ఇల్లు లేనివారికి ఇంటి స్థలంలో నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం, ఉద్యమకారుల కుటుంబాలకు 250 చ.గజాల స్థలం కేటాయింపు, యువ వికాసం పథకం విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత పథకం నెలకు రూ. 4,000 చొప్పున పింఛను, రూ. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా కల్పిస్తామని తెలిపారు. రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్లలో ప్రవేశపెట్టినటువంటి పథకాలను క్లుప్తంగా వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి అని ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. సొంత ఇల్లు లేని ప్రతి పేదవారికి న్యాయం జరగాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్, బ్లాక్ అద్యక్షులు, మండల అధ్యక్షులు, జిల్లా అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళలు , స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రిన్సిపాల్ కు ఘన సన్మానం

**భద్రాచలం, అక్టోబర్ 7(మనం న్యూస్):**

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా నియమితులైన జాన్ మిల్టన్ ని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం బాధ్యులు శనివారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా స్వాగతం పలికారు. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు వేముల కామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి,సహాయ కార్యదర్శులు భీమవరపు వెంకటరెడ్డి తదితరులు నూతన ప్రిన్సిపాల్ ని ఘనంగా సన్మానించారు. ఇప్పటివరకు ప్రిన్సిపాల్ గా పని చేసిన డి. భద్రయ్య ని కూడా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ప్రిన్సిపాల్ తో ఇంటరాక్ట్ అయింది. కళాశాల పరిస్థితులు ప్రిన్సిపాల్ కి వివరించడం జరిగింది. భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తన వంతు శాయశక్తిలా కృషి చేస్తానని జాన్ మిల్టన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో... భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీనియర్ అధ్యాపకులు వీరన్న,పూర్వ విద్యార్థుల సంఘం బాధ్యులు గూటాల శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, పూర్వ విద్యార్థులు, పాత్రికేయులు రేపాక రామారావు, గుమ్మలూరి శ్రీనివాసరావు, పూణెం ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన మంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్, అక్టోబర్ 07(మనం ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో రాష్ట్ర గిరిజన స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ శనివారం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. పెద్ద తండా ఆర్ అండ్ బి రోడ్డు నుండి మన్య తండ వరకు 8 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులకు పెద్దతండ క్రాస్ రోడ్ నుండి చెక్ డ్యామ్ వరకు 1కోటి 35 లక్షల అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేశారు. అదేవిధంగాడోర్నకల్ నియోజకవర్గం నందు 108 బి.టి రోడ్డు నిర్మాణ పనులకు 155 కోట్ల 39 లక్షల నిర్మించనున్న రోడ్డు పనులకు పెద్దతండలో 6 కోట్ల అంచనా వ్యయంతో రహదారి వెడల్పు సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులకు 35 లక్షల అంచనా వ్యయంతో కమ్యూనిటీ హాల్, ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణ పనులకు 34 లక్షల అంచనా వ్యయంతో 2 అంగన్వాడి భవన నిర్మాణ పనులకు బంచరాయితండ ఆర్ అండ్ బీ రోడ్డు నుండి పీతలగడ్డ (బాలాజీ పేట) వరకు 9 కోట్ల అంచనా వ్యయంతో హైలెవెల్ బ్రిడ్జి చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.అనంతరం పెద్దతండలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.

**భావోద్వేగానికి లోనైన మంత్రి**



మంత్రి సత్యవతి రాథోడ్ తన తల్లిదండ్రులను గుర్తుచేసుకుని వేదికపైనే కన్నీళ్లు పెట్టుకున్నారు. తన తల్లిదండ్రులు ఉండి ఉంటే పెద్ద తండా అభివృద్ధిని చూసి ఎంతో సంతోషపడేవారంటూ కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగామంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఈ రోజు నా జీవితంలో నిజంగా ఒక పండగ రోజని తెలంగాణ రాష్టానికి మహిళ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉండడం రాష్ట్ర అభివృద్ధికి వేలకోట్ల రూపాయలు కేటాయించడం ఒకే ఎత్తు అయితే నేను పుట్టిన ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించడం మరోక ఎత్తని అన్నారు.పెద్ద తండా రోడ్లు నేషనల్ హైవేను తలపిస్తాయని పెద్దతండ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తున్న సర్పంచ్ వనజాశ్రీరామ్ లను మంత్రి అభినందించారు.గత ప్రభుత్వాలకు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సోయి లేక పోవడంతో అనేక ఇబ్బందులు పడ్డామని గత ఏడాది నా తల్లిదండ్రులను కోల్పోయానని ఈ ప్రాంత అభివృద్ధి నా బిడ్డ చేసింది అని సంతోషపడే మొదటి వ్యక్తులు నా తల్లిదండ్రులని వారు ఈ రోజు లేకపోవడం చాలా బాధాకరం ఉంది అంటూ భావోద్వేగానికి లోనై మంత్రి కండతడి పెట్టుకున్నారు.ఈ తండా మరింత అభివృద్ధి చెందాలని అనునిత్యం కోరుకున్న మా అమ్మ , నాన్న ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా బ్రిడ్జిలు ఏర్పాటు చేయకపోవడంతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంత అభివృద్ధికి 450 కోట్లు కేటాఇస్తే అందులో 150 కోట్లు ఈ ప్రాంతానికి కేటాయించానని మంత్రి అన్నారు. ఒక్క మహబూబాబాద్ జిల్లా అభివృద్ధికి మొత్తం 400 కోట్ల రూపాయలతో రోడ్లను అభివృద్ధి చేసుకున్నామని త్వరలోనే ఈ పనులన్నీ పూర్తవుతాయని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంత్రి డోర్నకల్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో బోరు కూడా వెయ్యలేదని అప్పటి ప్రభుత్వాలు మాకు సహకరించలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ వల్ల ఈరోజు నేను మంత్రిగా రాష్ట్ర ఎమ్మెల్యేలకు నా శాఖ నుండి వేల కోట్లు ఇచ్చే అవకాశం వచ్చిందని అది తన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి అన్నారు. గత పాలకులు అంగన్వాడీలను పట్టించుకోలేదని అంగన్వాడీలు అందించే పిండి పశువులకు దాన వేసేవాళ్ళమని ఇప్పుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఆడబిడ్డ గర్భం దాల్చినప్పటి నుండి వారికి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తండ్రి మనసుతో పండగలకు ఆడపడుచులకు కానుకలను అందిస్తున్నారని తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన బతుకమ్మను రాష్ట్ర పండుగ గుర్తించి బతకమ్మా జరుపుకునే ప్రతి ఒక్క అడపడుచుకు చీరలను అందిస్తున్నామని ఈ ఏడాది కోటి మంది ఆడపడుచులకు 500 కోట్లు ఖర్చు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ చీరలు అందిస్తున్నదని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎంపీ మాలోత్ కవిత, జడ్పిటిసి బండి వెంకట్ రెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, పెద్దతండ సర్పంచ్ గుగులోత్ వనజాశ్రీరామ్, వార్డు సభ్యులు మరియు బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ కిషన్ నాయక్, కొమ్మినేని రవీందర్,కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీ రంగరెడ్డి, అర్చకుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం



**పెద్దవంగర, అక్టోబర్ 7, (మనం న్యూస్):** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పశు వైద్యాధికారులు పశువులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శనివారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ, విజయ డైరీ, ఇన్ లాస్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్య శిబిరాన్ని మండల పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ పశువుల వైద్య శిబిరంలో దాదాపు 78 పశువులను పరీక్షించి పశువులన్నింటికీ మినరల్ మిక్సర్, నట్టల మందు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన మందులను పాడి రైతులకు ఇవ్వడం జరిగిందని వైద్యులు తెలిపారు, ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఎ ఈ ఓ రఘు బాబు, తొర్రూర్ డైరీ చైర్మన్ సమ్మయ్య, గోపా మిత్రులు వెంకన్న, శేఖర్, యాకూబ్, మధు, మురళి, ఇన్ లాస్ కంపెనీ సభ్యులు లవన్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ద్వారానే ప్రజలకు ఎంతో మేలు

### జనసేన అభ్యర్థిని ఆశీర్వదించండి

### పాలకుర్తి జనసేన పార్టీ ఇన్చార్జి వెల్దూరి నగేష్



**పెద్దవంగర, అక్టోబర్ 7(మనం న్యూస్):** రానున్న అసెంబ్లీ ఎన్నికలలో జనసేన పార్టీ తరపున పాలకుర్తి నియోజకవర్గం నుండి బరిలో నిలిచే అభ్యర్థిని ఆశీర్వదించండని వెల్దూరి నగేష్ అన్నారు, శనివారం పెద్దవంగర మండల కేంద్రంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కసరబోయిన రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వెల్దురి నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 32 అసెంబ్లి నియోజకవర్గాలలో జనసేన పార్టీ తరపున అభ్యర్థులను నిలబెడుతున్నట్టు అధికారికంగా ప్రకటించిన తరుణంలో అందులో భాగంగా మన పాలకుర్తి నియోజకవర్గం నుండి జనసేన పార్టీ తరపున అభ్యర్థి బరిలో ఉంటారని అన్నారు, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని జనసేన పార్టీని ఆదరించి, రానున్న అసెంబ్లీ ఎలక్షన్లో జనసేన అభ్యర్థినే గెలిపించాలని, పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు, నియోజకవర్గంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని, పల్లె పల్లెకు, గడపగడపకు జనసేన పార్టీని తీసుకువెళ్లి పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల అధ్యక్షులు కోండ్లే ఉమేష్, డివిజన్ ఉపాధ్యక్షులు జలగం శివకుమార్, పెద్దవంగర మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ పాల్గొన్నారు.

# 9న తొర్రూరులో కెటిఆర్ సభకు భారీ ఏర్పాట్లు

**12 వేల మందితో తొర్రూరులో భారీగా బైకు ర్యాలీ**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు**

**కొడకండ్లలో మినీ టెక్స్ టైల్ పార్క్ కు శంకుస్థాపన**

**బహిరంగ స్థలాన్ని పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి**



**తొర్రూరు, అక్టోబర్ 7 (మనం న్యూస్):**రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, చేనేత, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి, బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఈ నెల 9వ తేదీన పాలకుర్తి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఆయన రాక సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. తొర్రూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, కొడకండ్లలో మినీ టెక్స్ టైల్ పార్క్ కు శంకుస్థాపన, పాలకుర్తిలో 17 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల వైద్యశాలకు శంకుస్థాపనలు కెటిఆర్ చేతుల మీదుగా జరగనున్నాయి. ఇదే సందర్భంగా తొర్రూరులో 20వేల మందితో భారీగా బహిరంగ సభ నిర్వహించనున్నారు. అంతకు ముందు 12వేల మందితో తొర్రూరులో భారీగా బైకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు శనివారం మంత్రి, తొర్రూరులో గల ఖమ్మం హై వే రోడ్డు పక్కన, పాలకేంద్రం సమీప స్థలాన్ని కలెక్టర్ శశాంక్ తో పరిశీలించారు. అలాగే తొర్రూరు, పెద్ద వంగర, రాయపర్తి మండలాల్లో ముఖ్య నేతలు, పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో మంత్రి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, 9వ తేదీన మంత్రి కెటిఆర్ రావడానికి అంగీకరించారు. వారి చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. ఆయా కార్యక్రమాల తర్వాత బైకు ర్యాలీ, బహిరంగ సభలు ఉంటాయి. నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా ప్రజలు తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ, కేవలం 20వేల మందితోనే సభ నిర్వహించాలని నిర్ణయించాం. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ ఘనంగా జరుగుతున్నాయి. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛలైన ముఖ్య కార్యక్రమాలకు కెటిఆర్ చేతుల మీదుగా శంకుస్థాపనలు జరుగుతున్నాయి. ఇది ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అని అన్నారు. ఆయా సమీక్ష సమావేశాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎస్.ఎం.ఎస్ హాస్టల్ ఏర్పాటు చేయాలి...

**గార్ల, అక్టోబర్ 07(మనం న్యూస్):** గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎస్.ఎం.ఎస్ హాస్టల్ ఏర్పాటు చేయాలని శనివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ మంత్రి సత్యావతి రాథోడ్ కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ స్థానిక మండల కేంద్రంలో ఉన్న జూనియర్ కళాశాలకు సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో విద్యని అభ్యసించడానికి విద్యార్థులు వస్తున్నారని వారికి ఎస్ఎంఎస్ హస్టల్ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అయిన వారు పట్టించుకోలేదని ఇప్పటికైన విద్యార్థులు కష్టాలను తెలుసుకొని స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించి హాస్టల్ ఏర్పాటుకి నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు.

# పార్టీ కండువా కప్పుకుంటేనే పథకాల వర్తింపా?

## రాచరిక పాలనను నడిపిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం
## బీజేపీ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్



**పెద్దవంగర, అక్టోబర్ 7(మనం న్యూస్):** పార్టీ కండువా కప్పుకుంటేనే ప్రభుత్వ పథకాలు వర్తింప చేస్తారా అని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ అన్నారు. కులాల పేరిట పథకాలు పెట్టి వారిలో వారికే లొల్లి పెట్టుకునేలా వ్యవహరిస్తున్న నాయకులను చూస్తే సిగ్గుపడాలన్నారు. ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలందరికీ వర్తిస్తాయి కానీ మన రాష్ట్రంలో మాత్రం టిఆర్ఎస్ పార్టీలో ఉన్న వాళ్లకు మాత్రమే వర్తించేటట్టు చేస్తున్నారని మిగతావాళ్లు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలు కాదా అని ప్రశ్నించారు. గొల్ల కురుమలకు గొర్లపంపిణీ పథకం, దళితులకు దళితబంధు, బీసీలకు బీసీ లోన్లు బిఆర్ఎస్ పార్టీలో ఉన్న వాళ్లకు మాత్రమే వర్తింపచేసి ఓట్ల రాజకీయానికి తెర లేపారని, ఇది ముమ్మాటికి రాజకీయ కుట్రేనని, ప్రజాస్వామ్యంలో ఉన్న రాజ్యాంగ బద్ధ ప్రభుత్వానికి సిగ్గుచేటని అన్నారు, ప్రజాస్వామ్యంలో ప్రజాసంక్షేమ పథకాలు అర్హులైన వారికీ పార్టీలకతీతంగా అందేలా చూసే నాయకుడే నిజమైన నాయకుడనీ, దేశంలో బీజేపీ ప్రవేషపెట్టిన పథకాలు పార్టీలకతీతంగా అంత్యోదయ అంటే చిట్ట చివరి పేదవానికి అందేలా చూడడమే బీజేపీ లక్ష్యంగా పని చేస్తుందన్నారు, బిఆర్ఎస్, కాంగ్రెస్ చెపుతున్న హామీలన్నీ గ్యారెంటీ వారెంటి లేని పథకాలనీ, ప్రజాసొమ్ము దోసుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే తప్ప వాటివల్ల ఏమి ప్రయోజనం లేదన్నారు, బీజేపీ ఇస్తున్న హామీ నిరుపేదలకు ఉపయోగపడే విదంగా ఉచిత విద్య, వైద్యం న్యాయం అందరికీ అందె విదంగా బీజేపీ రాష్టంలో అధికారంలోకి వస్తే అమలు చేస్తారని అన్నారు, అదేవిదంగా నరేంద్ర మోడీ నాయకత్వంలో పాలకుర్తిలో టికెట్ ఇచ్చి ఆశీర్వదించిన అభ్యర్థిని అన్నిగ్రామాలలోని యువకులు డబ్బుకు, మద్యానికి ఆశపడకుండా ఎన్నికల ప్రచరానికి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు, యువతి యువకులు అధికార బిఆర్ఎస్ పార్టీ ఇచ్చే తాయిళాలకు అమ్ముడుపోకుండా నిబద్ధతో నిక్సాన పాలన అందించే నరేంద్ర మోడీ బిజెపి పార్టీకి అండగా నిలవాలని సూచించారు, బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాల పేరుతో బడుగు బలహీన వర్గాలను నడ్డి విరిచారని, తెలంగాణ సెంటిమెంట్ తో గద్దెనెక్కిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని ఎద్దేవా చేశారు, టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలని సూచించారు,

# 9న పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి

## జిఎంపిఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్



**తొర్రూర్, అక్టోబర్ 7(మనం న్యూస్):** రెండో విడత గొర్రెల పంపిణీకి సరిపడా నిధులు కేటాయించి, నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 9న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడికి వేలాది మంది గొల్ల కురుమలు తరలి రావాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ లు పిలుపునిచ్చారు. తొర్రూర్ మండల కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ, జూన్ 9వ తేదీన రెండో విడుత గొర్రెల పంపిణీ ప్రారంభించినట్లు హడావిడి చేసి అందరికీ గొర్రెలిస్తామని నమ్మించి మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 12,100 మందికి ఇవ్వాల్సి ఉండగా 5000 మంది డీడీ లు తీసి ఐదు నెలల్లో కేవలం 900 మందికి మాత్రమే పంపిణీ చేశారు.జిల్లాలో గొల్ల కురమలు 43750 చొప్పున డీడీలు తీసి ప్రభుత్వ ఖాతాలో జమ చేసి ఎదురుచూస్తున్నారని తెలిపారు.ఎన్నికల నోటిఫికేషన్ వస్తే నిధులు విడుదల చేసే అవకాశం లేనందున మిగిలిన 11,000 మంది తమ పరిస్థితి ఏంటని గొల్ల కురుమలు ఆందోళన చెందుతున్నారన్నారు.పక్క రాష్ట్రాల్లో గొర్రెల అమ్మిన రైతుకు ఒక్కొక్క యూనిట్ కు158000 ఇవ్వాల్సి ఉండగా కేవలం లక్ష రూపాయలు. 80 వేల రూపాయలు.ఇవ్వటం వల్ల ముసలివి,పండ్లు లేనివి,నాణ్యత లేని నాసిరకం గొర్లు,చిన్నపిల్లలనే ఎక్కువ చోట్ల ఇచ్చారని ఆరోపించారు.పక్క రాష్ట్రాలకు తీసుకుపోయి అక్కడ గొర్రెలు లేకుండానే తిప్పి తిప్పి ఇబ్బందులకు గురిచేస్తున్నారు.ముందు డి.డి.లు కట్టిన వాళ్లను కాకుండా ఎమ్మెల్యేలు సూచించిన లబ్దదారులను పంపిస్తున్నారని ఆరోపించారు.ఎన్సీడీసీ అప్పు ఇవ్వలేమని చేతులెత్తేసినందున, రాష్టంలో ఇంకా మిగిలిన 3.5లక్షల మందికి కావలిసిన 6వేల కోట్ల నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రత్యేకంగా ఇచ్చి నగదు బదిలీ చేసి గొర్లకాపరులకు నచ్చినచోట ఇష్టమొచ్చిన గొర్రెలు కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే సంఘం ఆధ్వర్యంలో దశలవారిగా అనేకసార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల తప్పని స్థితిలో హైదరాబాదులో అక్టోబర్ 09న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడి చేయాలని నిర్ణయించించామని తెలిపారు.ఈ కార్యక్రమానికి గొల్లకురుమలు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, చేను రామకృష్ణ, జమ్ముల శ్రీను, రవి, వెంకన్న, రాము, ఐలయ్య, చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు సమత డిగ్రీ కాలేజీలో మెగా రక్త దాన శిబిరం




**తొర్రూర్, అక్టోబర్ 7 (మనం న్యూస్):** స్థానిక తొర్రుర్ పట్టణ కేంద్రంలో ని సమత డిగ్రీ కళాశాలలో, ఎన్ ఎస్ ఎస్.ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసి 60 యూనిట్ ల బ్లడ్ను రెడ్ క్రాస్ సొసైటీ కి అందించారు, ఈ కార్యక్రమాన్ని, కి, ముఖ్యఅతిథిగా, తొర్రుర్ స్థానిక ఎస్సై, కే జగదీష్ ప్రారంభించి, ఈ శిబిరాన్ని ఉద్దేశించి ,వారు మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణ దానం , చేయడంతో సమానమని, అభినందించారు,సామాజిక సేవ చేయడం, ప్రతి విద్యార్థి బాధ్యత అని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు డాక్టర్ రాజేందర్ రెడ్డి, చైర్మెన్ డాక్టర్ యాదగిరి రెడ్డి,రామిరెడ్డి ,నర్సింహారెడ్డి, కళాశాల కరెస్పాండెంట్ కోట.రఘునాథరెడ్డి ,కళాశాల ప్రిన్సిపాల్ వి. వెంకన్న ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ ఎం.రామకృష్ణ ,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు.. పాల్గొన్నారు....

# మెగా హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి

## హాజరైన జిల్లా కలెక్టర్ శశాంక



**తొర్రూర్, అక్టోబర్ 7 (మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఆరోగ్య సిబ్బంది, ప్రైవేట్ డాక్టర్స్ అసోసియేషన్ ఫోరమ్, తొర్రూరు, బ్రాహ్మణ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్ వారి అధ్వర్యంలో తొర్రూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్ ను జిల్లా కలెక్టర్ శశాంక తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.... నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మెగా హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ సందర్భంగా క్యాంప్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. సీఎం కెసిఆర్ గారు రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మారుస్తున్నారు అని అన్నారు. అందులో భాగంగానే తొర్రూరు లో 100 పడకల దవాఖాన, పాలకుర్తిలో 50 పడకల దవాఖానల నిర్మాణానికి పరిపాలన అనుమతులు, నిధులు మంజూరు అయ్యాయని ఆ పనులను త్వరలో ప్రారంభిస్తాం అన్నారు. ఈ దవాఖాన నిర్మాణం జరిగితే సూపర్ స్పెషాలిటీ సేవలు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు అందుతాయి అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కెసిఆర్ గారికి రుణపడి ఉండాలి అన్నారు. వారిని మరోసారి ఆశీర్వదించి అధికారంలోకి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మెగా హెల్త్ క్యాంప్ నిర్వాహకులు, వైద్యులు, వైద్య సిబ్బంది, పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తుల వారికి అధిక ప్రాధాన్యత...

## ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**మరిపెడ, అక్టోబర్ 07(మనం న్యూస్):** కులవృత్తుల వారు సాంఘికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని సంకల్పంతో సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో నియోజకవర్గం వ్యాప్తంగా మంజూరైన 188 బీసీ బందు లబ్ధిదారులకు బీసీ బందు చెక్కులను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కొరకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా బీసీ బందు, దళిత బంధు, పథకాలను ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న ఎన్నికల మేనిఫెస్టోను ప్రతిపక్ష పార్టీ వాళ్లు చూస్తే ఎన్నికల్లో నిలబడడానికి జంకు తారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గడపగడపకు టిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఆ పథకాలే టిఆర్ఎస్ పార్టీ నాయకులను అధిక మెజార్టీతో గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ,ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పిటిసి తేజావత్తు శారద రవీందర్, మున్సిపాలిటీ చైర్పర్సన్ గుగులోతు సింధూర కుమారి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి ,ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పిటిసిలు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు ,వార్డ్ మెంబర్లు ,ఎంపీటీసీ,లు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం అందించాలి...

## అడిషనల్ కలెక్టర్ ఎం డేవిడ్



**మరిపెడ, అక్టోబర్ 07(మనం న్యూస్):** ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని నిర్వీర్యం చేయకుండా అధికారులు మెనూ ప్రకారం అల్పాహారాన్ని అందించాలని మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ అన్నారు. శనివారం మరిపెడ ప్రాథమికోన్నత పాఠశాలలో రెండో రోజు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. పేద మధ్యతరగతికి చెందిన విద్యార్థులకు విద్య అందుబాటులో ఉండే విధంగా ఆంగ్ల మాధ్యమంలో విద్యతోపాటు నాణ్యమైన అల్పాహారం ,భోజనం అందిస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ రాజు, తహశీల్దార్ సైదులు, ఎంపీడీవో కే.డాన్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

12 మనం
Follow : @Manamnews
ఆదివారం | ఖమ్మం
08 10 2023
www.manamnews.com
epaper.manamnews.com
ఖమ్మం

# గిరిజన సంక్షేమానికి 6 కోట్లతో అభివృద్ధి...

**కురవి, అక్టోబర్ 07 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి 6 కోట్లు ఖర్చు చేసినట్లు రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు రాథోడ్ పేర్కొన్నారు. శనివారం కురవి మండలంలోని పెద్ద తండా గ్రామంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మా లోతు కవిత జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, జిల్లా కలెక్టర్ శశాంక లతో కలిసి రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ గిరిజన సంక్షేమ శాఖ నిధులు సుమారు 400 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం పెద్ద తండాలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ సభలో పాల్గొని చీరలను పంపిణీ చేశారు అలాగే యువతకు క్రికెట్ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో తన శాఖ నుండి అభివృద్ధి కార్యక్రమాలకు 6000 కోట్లను ఖర్చు చేశానని అందులో 450 కోట్లు మహబూబాబాద్ జిల్లాకు కేటాయించడం జరిగిందన్నారు. అందులో కూడా 150 కోట్లు కేవలం నా ప్రాంతానికే కేటాయించినట్లు మంత్రి తెలిపారు.ముందుగా డోర్నకల్ నియోజకవర్గంలో 108 రహదారులకు 155 .39 కోట్లతో శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే 135 లక్షలతో పెద్ద తండా నుండి చెక్ డాం వరకు గల పనులకు ,మన్య తండా హై లెవెల్ బ్రిడ్జి పనులకు 8 కోట్లు, పెద్ద తండా నుండి మొగిలిచర్ల వరకు కిలోమీటర్ పరిధిలో ఆరు కోట్లతో సైడ్ డ్రైన్స్ , సెంట్రల్ లైటింగ్ లకు, 35 లక్షలతో కమ్యూనిటీ హాలు, 36 లక్షలతో మూడు అంగన్వాడి కేంద్రాలు, మరో 10 లక్షలతో కాంపౌండ్ వాల్సు మరుగుదొడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. పొలాల మధ్య ఉన్న వాగులపై నిర్మించనున్న అత్యంత ప్రాధాన్యత ఉన్న రోడ్డు, బ్రిడ్జిలకు 17 కోట్లు కేటాయించినట్లు తెలియజేశారు.తాను జడ్పిటిసిగా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు హయాంలో యతి రాజారావు మంత్రి గారి సహకారం తో 35 లక్షలతో ఎత్తిపోతల పథకం మంజూరు చేయించినట్లు తెలియజేశారు అదేవిధంగా మాజీ ఉపముఖ్య మంత్రి వర్యులు కడియం శ్రీహరి సహకారంతో చెక్ డ్యాం ఏర్పాటు చేసుకున్నామన్నారు.గార్ల మండలం రాంపురం వాగు పై 15



కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నామని నిధులు సరిపోకపోతే అదనంగా కేటాయిస్తామన్నారు.నేతన్నల జీవితాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని గొప్ప ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి 500 కోట్లతో ప్రతి సంవత్సరం బతుకమ్మ చీరలు పుట్టింటి సారె గా మహిళలకు అందిస్తున్నట్లు తెలియజేశారు.గతంలో అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహార లోపాన్ని భర్తీచేసేందుకు పిండి మాత్రమే పంపిణీ జరిగేదని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో భోజనం తో పాటు పాలు గుడ్లు అందించ గలుగుతున్నామని మంత్రి వివరించారు.అనంతరం మంత్రి కన్నీళ్ళ పర్యంతరమై... భావోద్వేకానికి లోనయ్యారు. తన తండ్రి ఎన్నో కష్టాలు అనుభవిస్తూ వ్యవసాయం చేసేవారని ఆ బాధలు ప్రత్యక్షంగా చూసానని అందుకే బ్రిడ్జిల నిర్మాణం చేపట్టానన్నారు. తన తల్లి తండ్రి కాలం చేశారని జీవించి ఉంటే ఎంతో సంతోషించే వారని, బ్రిడ్జి నిర్మాణాలతో వారి కోరిక తీరనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటరెడ్డి సర్పంచ్ గుగులోతు వనజ శ్రీరామ్ నాయక్, మోహన్ నాయక్, జోగు రామ్ నాయక్, ఆర్ అండ్ బి ఈ ఈ తానేశ్వర్ ట్రైబల్ వెల్ఫేర్ హేమలత ఎంపీడీవో సరస్వతి, తాసిల్దార్ సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాంపురం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన

**గార్ల అక్టోబర్ 07( మనం న్యూస్):** పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం నుండి 15 కోట్ల అంచనా విలువతో సిఆర్ఆర్ నిధులతో గార్ల నుండి రాంపురం, మద్దివంచ గ్రామాలను కలుపుతు గుండ్రాతి మడుగు వరకు పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ శనివారం ఇల్లందు శాసనసభ సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. అనంతరం గార్ల నుండి చిన్న బంజర తండా రోడ్డు వరకు రహదారులు, భవనముల శాఖ నుండి ఎస్ టి ఎఫ్ డి ఎఫ్ నిధులు సుమారు కోటి రూపాయల అంచనా విలతో బీటీ రోడ్డును గోపాలపురం గ్రామపంచాయతీ లోని ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఢాక్యా తండా వరకు డి ఎం ఎఫ్ టి నిధులతో కోటి రూపాయల అంచనా విలువతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి సత్యవతి రాథోడ్ తో కలసి ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ రాజ్య సభ ఎంపి వద్దిరాజు రవిచంద్ర మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత జడ్పి చైపర్సన్ బిందులు శంఖుస్థాపన చేశారు.అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గానికి ఎమ్మెల్యే హరిప్రియ ముఖ్యమంత్రి కెసిఆర్ దగ్గర కొట్లాడి మరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి చేశారని గతంలో ఏ ఎమ్మెల్యే చేయలేని అభివృద్ధిని హరిప్రియ ఐదేండ్లలలో చేసిచూపారని అన్నారు.రాంపురం మద్దివంచతో పాటు మరో పది గ్రామాల ప్రజల చిరకాల కోరిక అయిన పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు పట్టువిడవని విక్రమార్కుడిలా ముఖ్యమంత్రి కెసిఆర్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల వెంట బడి హైలెవల్ బ్రిడ్జిని సాధించన ఎమ్మెల్యే హరిప్రియను వచ్చే శాసనసభ ఎన్నికలలో అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించి ఆయా గ్రామాల ప్రజలు రుణంతీర్చుకోవాలని మంత్రి కోరారు. గార్ల మమడల అభివృద్ధి మా బాధ్యతని, గార్ల మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మంత్రి అన్నారు. ఈ ప్రాంత ప్రజల కాలుకి ముల్లు గుచ్చితే మా పంటితో పీకేసే బాధ్యత తీసుకుంటామని , గార్ల మండల ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్తోనే తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిందని రైతు పక్షపాతిగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని అన్నారు.రైతు బంధుతో అండగా రైతు బీమాతో భరోసాగా రుణ మాఫీతో సహకారంగా సీఎం కేసీఆర్ రైతుల పక్షాన నిలుస్తున్నారని మంత్రి అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అవసరమైన నీళ్లు ఉచిత కరెంటు రుణ మాఫీ రైతు బీమా రైతు బంధుతో రైతుల జీవితాల్లో వెలుగులో నిలుపుతున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో అవకాశవాదులు వస్తారని వారి కపట ప్రేమను నమ్మొద్దని పేద ప్రజల కష్టాలు తెలిసి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే హరిప్రియలను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలను కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియ హరిసింగ్ నాయక్, జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు, పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎంపిపి మూడు శివాజీ చౌహాన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, గార్ల ఎంపిటీసి-1 శీలంశెట్టి రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్, రాంపురం సర్పంచ్ తారాబాయి, కోఆప్షన్ సభ్యులు ఖధీర్ బాబా, రైతు బంధు మండల కన్వినర్ పానుగంటి రాధాకృష్ణ, పట్టణ అధ్యక్షులు గాజుల గణేష్, ఎంపిడిఒ రవీందర్, తహశీల్దారు స్వాతి బింధు, గార్ల బయ్యారం సిఐ, గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.





# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బీజేపి ఆశావహులు....?

## -ఎమ్మెల్యే టికెట్ అంటే సర్పంచ్ టికెట్ ఆడిగినట్లేనా...?..
## -తెరమీది బొమ్మల వాలే రోజుకో కొత్త ముఖం కనిపించి వెళ్లడం...
## -అరుసార్లు గెలిచిన రెడ్యానాయక్‌తో పోటీ పడేది వీరేనా!

**దంతాలపల్లి, అక్టోబర్07(మనం న్యూస్):** బిజెపి డోర్నకల్ టికెట్ ఆశావహుల సంఖ్య పెరిగిపోతోంది. రోజుకో కొత్తముఖం కనిపిస్తూ పోతున్నారు. ఎవరికి టికెట్ వచ్చే అవకాశాం ఉందొ...అని ప్రజల్లో ఆసక్తి నెలకొన్నది. బిజెపి డోర్నకల్ టికెట్ కోసం రోజుకో కొత్తముఖం ప్రజలకు దర్శనమిస్తున్న నాయకులు వచ్చి నాకు టికెట్ కావాలంటే నాకు అంటూ, వారి స్థాయి కి మించి సర్పంచ్ టికెట్ అడిగినంత అలవుకగా ఆడిగేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. స్థానికత కాకపోయినా ఎక్కడి ప్రాంతం వారో కూడా వచ్చి నాకు టిక్కెట్ అంటూ రోజుకో కొత్త మీటింగ్ పెట్టి వెళుతున్నారు. తాను ఉద్యమ బిడ్డనని ఒకరు..., ఒకరు ఈ మధ్య కాలం లో కొత్తపేరు వినిపించడం... మరొకరు తాను ఈ నియోజకవర్గ మహిళ నని ఒకరు, బిజెపి యువ నాయకుడి నని మరొకరు ముందుకువస్తున్నారు.. వీరంతా ఎవరు...? అని ప్రజలు అడిగే..స్థితిలో ఉన్నారు. ప్రజల్లో లేకున్నా, ప్రజల అండ లేకుండా, ప్రజలకు తాము ఎవరొ తెలువ కుండా రోజుకో కొత్తపేరు తెరమీది బొమ్మలవలె ప్రెస్ మీట్ పెట్టడం... డోర్నకల్ ఎమ్మెల్యే టికెట్ నేను ఆశిస్తున్నానని ఒక ప్రకటన చెయ్యడం వేళ్లడం ఒక ఆనవాయితీగా వస్తోంది. ప్రజలు కూడా చూస్తూ మరుసటి రోజు మరో కొత్త పాత్ర తెరమీదికి వచ్చి కనిపిస్తోంది. పార్టీ టికెట్ ఎవరికిస్తారో పార్టీ కి తెలుసు...వారికి తెలుసు కానీ కావాలనే ఎవరు పడితే వారు ఎమ్మెల్యే గా పోటీ చేయడంఅంటే మాటలేనా... అదీ ఐదు సార్లు శాసన సభ్యుడిగా, ఒక సారి మంత్రిగా గెలిచిన డోర్నకల్ శాసన సభ్యుడు డి యస్ రెడ్యానాయక్‌తో పోటీ పడే స్థాయి ఉన్నవారేనా,, లేకా...మాటే కథ వేసి చూద్దాం అని వట్టిగా వచ్చి పత్రికలకు ప్రకటన ఇచ్చి వెళ్ళేవారేనా అని ప్రజలు చెవులు కోరుక్కుంటున్నారు. డోర్నకల్ నియోజక వర్గం లో వ్యక్తీ కాదు ఇక ప్రజా బలం బలగం ఉన్న శక్తిగా ప్రతి ఒక్కరికి తెలిసిన నాయకుడి తో బిజెపి నుండి పోటీ పడేది ఎవరో రానున్న రోజుల్లో తెలియనుంది.



# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**మరిపెడ, అక్టోబర్ 07(మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా విద్యశాఖ సెక్టోరియల్ అధికారి చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీతారాంపురం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల, హాజరు పట్టికను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. అలా పాటించని వారిపై శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ తనిఖీలో ప్రధానోపాధ్యాయులురామచంద్రు ,ఆర్ వి రమణ ,రామ్మోహన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కురవి భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి వెండి హారతి పల్లం బహూకరణ

**కురవి, అక్టోబర్ 07 (మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, స్నేహ నగర్ వాస్తవ్యులు గోన శ్యామ్ రావు సునీత దంపతుల కుమారుడు గోన సాకేత్ రావు జ్ఞాపకార్థం కురవి భద్రకాళి సమేత వీరభద్ర స్వామివారికి 19 తులాలు (190 గ్రాముల) వెండి హారతి పల్లాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి శ్రీనివాస్ రావు, మాధవి, వినోద, గర్రిపెల్లి వెంకన్న, వడ్డెపల్లి రాజేందర్, వేమిశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు



## అనాధాలకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలి...

### -అనాధశ్రమంలో పవన్ జన్మదిన వేడుకలు

**దంతాలపల్లి, అక్టోబర్ 07(మనం న్యూస్):** మండలం పెద్దముప్పారం గ్రామంలోని అమ్మఒడి అనాధ ప్రేమ శరణాలయంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు పవన్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసారు. 25 కేజీ ల బియ్యం మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది, అనంతరం పవన్ కుమార్ మాట్లాడుతూ తన జీవితం అనాధలను అక్కున చేర్చుకొని అనాధలకు,అండగా నిలవాలని అన్నారు, సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పవన్ కుమార్ తెలిపారు, ప్రతి ఒక్కరు సేవాభావం ను పెంపొందించుకోవాలని అన్నారు, కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గారె గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు నెమ్మది వెంకన్న,జిల్లా కోశాధికారి పందుల జంపయ్య, జిల్లా కార్యదర్శి మహంకాళి అశోక్ తొర్రూరు డివిజన్ అధ్యక్షులు మహంకాళి సురేష్ , తొర్రూర్ మండల ఉపాధ్యక్షులు బండ కిరణ్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ధర్మారపు మధు, మంగళపల్లి నరేష్, తండ సురేష్, ఈదురు సతీష్, ఎర్ర లక్ష్మణ్,గొడిశాల అనిల్, ఊడుగుల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## దళిత బంధు ధరఖాస్తులను పరిశీలన

**దంతాలపల్లి, అక్టోబర్ 07(మనం న్యూస్):** మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో శనివారం దళిత బంధు దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. దంతాలపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ నర్సయ్య, ఎంచాయితీ సెక్రెటరీ సృజన గ్రామంలో దళిత బందుకు దరఖాస్తులు చేసుకున్న లబ్ది దారుల ఇంటిటికీ తిరిగి దరకాస్తులను పరిశీలించారు. వారికున్నటువంటి ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,కులం ఆదాయం సర్టిఫికట్స్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లం కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మద్దిరాల వీరాస్వామి, అధికారులులబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



## ఇనుగుర్తి బిట్ అధికారి పై సస్పెండ్ వేటు

**కేసముద్రం రూరల్, అక్టోబర్ 07(మనం న్యూస్) :** తొర్రూరు రేంజ్ పరిధిలోని ఇనుగుర్తి (సౌత్)బిట్ అధికారిగా సుదీర్ఘ కాలంగా గత ఏడు సంవత్సరాలు గా విధులు నిర్వహిస్తున్న యం.శ్రీధర్ పై సస్పెండ్ వేటు పడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇనుగుర్తి (సౌత్) బీట్ లోని కంపార్ట్ మెంట్ నెంబర్ 1148 లో అక్రమణదారులచే అక్రమంగా దున్నిన వాస్తవాన్ని ఉన్నతధికారుల కు తెలపకుండా గోప్యంగా ఉంచి చట్టబద్ధమైన విధుల పట్ల నిర్లక్ష్యం వహించినందుకు గాను సస్పెండ్ చేస్తూ శుక్రవారం జిల్లా అటవీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.



## అనర్హులకు దళితబంధు ఇస్తున్నారని వినతి

**కేసముద్రం రూరల్, అక్టోబర్ 7(మనం న్యూస్) :** ఇనుగుర్తి మండలకేంద్రంలోని ఇనుగుర్తి గ్రామంలో అర్హులైన పేద దళితులకు దళితబంధు ఇవ్వకుండా ఆర్థికంగా స్థిరపడి మంచి పొజిషన్లో ఉన్నవారికే ఇచ్చారని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ కు ఇనుగుర్తి దళితులు పిర్యాదు చేశారు. అర్హులైన తమకు న్యాయం చేయాలని కోరారు.



# బిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరు

**9న తొర్రూర్ లో భారీ బహిరంగ సభ**
**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న కేటీఆర్**
**ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలి**
**మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**పెద్దవంగర, అక్టోబర్ 7, (మనం న్యూస్):** రాష్ట్రంలో బిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరని పంచాయతీరాజ్ మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు, శనివారం పెద్దవంగర మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో జరిగిన మండల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి దయాకర్ రావు మాట్లాడుతూ 9న తొర్రూర్ కు కేటీఆర్ వస్తున్నందున పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని, భారీ బహిరంగ సభ ఉంటుందని కార్యకర్తలు నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రజలందరినీ అధిక సంఖ్యలో బహిరంగ సభకు తరలించే విధంగా పనిచేయాలని సూచించారు, మండలం నుండి 200 బైకులు బైక్ ర్యాలీలో పాల్గొనాలని సూచించారు, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సౌకర్యవంతమైన పాలనను అందిస్తూ,ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించే ముందుచూపు గల నాయకుడు కేసీఆర్ లాంటి వ్యక్తి ఉండడం తెలంగాణ ప్రజల అదృష్టం అని రానున్న ఎలక్షన్లలో బిఆర్ఎస్ గెలుపును ఎవరు ఆపలేరని, హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా మేనిఫెస్టో ఉంటుందని, ఇతర పార్టీల మాయమాటలను ఎవరు నమ్మి మోసపోవద్దని సూచించారు, మండలంలోని కాన్వాయ్ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ లోకి దయాకరావు కండువా కప్పి ఆహ్వానించారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య , పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, నాయకులు శ్రీరామ్ సంజయ్, పాలకుర్తి యాదగిరి రావు, ముత్తినేని శ్రీనివాస్ బానోతు వెంకన్న, శ్రీరాం సుధీర్, సునీల్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అధిక సాంద్రత పద్ధతితో ఎక్కువ దిగుబడి

### పత్తి విభాగం శాస్త్రవేత్త డాక్టర్ జి వీరన్న

**కేసముద్రం, అక్టోబర్ 7( మనం న్యూస్):** అధిక సాంద్రతలో పత్తి సాగు విధానము ద్వారా అధిక దిగుబడి పొందవచ్చునని వరంగల్ రీజినల్ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ ప్రధాన శాస్త్రవేత్త పత్తి విభాగం డాక్టర్ జి వీరన్న పేర్కొన్నారు. శనివారం కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉప్పరపల్లి గ్రామ శివారు పంట క్షేత్రంలో అవగాహన కల్పించారు. సాధారణ పద్ధతిలో పత్తి వేసినప్పుడు ఎకరాకు 5000 నుండి 6 వేల మొక్కలు మాత్రమే వేసుకునే అవకాశం ఉందని అదేవిధంగా పంట కాలము కూడా ఎక్కువగా ఉంటుందని వివరించారు. అధిక సాంద్రత గల పద్ధతిలో పత్తి సాగు చేసినట్లయితే ఎకరాకు 20వేల మొక్కల నుంచి 25 వేల మొక్కలు వస్తాయని అన్నాఉ. అదేవిధంగా సాధారణ పద్ధతిలో పత్తిలో 6 నుంచి 8 క్వింటాల దిగుబడి వస్తే అధిక సాంద్రత విధానంలో సాగు చేసినట్లయితే ఎకరాకు 12 నుంచి 14 క్వింటాల దిగుబడి వస్తుందని వివరించారు. ఈ పద్ధతిలో సాగు చేసినప్పుడు మొక్కలు ఎక్కువ ఎత్తులో పెరగకుండా ఉండడమే కాకుండా డిసెంబర్ మొదటివారం వరకు పంట కాలము పూర్తి అవుతుందని వివరించారు. అదేవిధంగా ఏకకాలంలో పంట చేతికి రావడం వలన హార్వెస్టర్ విధానం ద్వారా కూడా పంటను ఏకకాలంలో హార్వెస్టింగ్ చేసుకోవచ్చని వివరించారు. మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ శ్రీ డాక్టర్ మాలతి మాట్లాడుతూ ప్రస్తుతము మిరపలో వైరస్ తెగులు వ్యాపిస్తునందున మిరపలో తెగులు నివారణ చర్యల మీద పలు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రస్తుతము వరి మరియు పత్తిలో పురుగుల మరియు తెగుళ్ళ నివారణ గురించి రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు.మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచారకులు ఇన్చార్జి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఎం లక్ష్మీనారాయణ గారు మాట్లాడుతూ మండలంలో కోతుల బాధ ఎక్కువగా ఉన్నందున రైతు సోదరులు కోతుల బాధలేని ఆయిల్ ఫామ్ పంటల వైపు దృష్టి మళ్లించాలని అదేవిధంగా మొక్కలకు డ్రిప్పు పరికరాలకు , అంతర పంటల సాగుకు , ఎరువులకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నందున రైతు సోదరులు మూస పద్ధతులను విడనాడి మంచి దిగుబడినిచ్చే ఆయిల్ ఫామ్ పంట వైపు మగ్గు చూపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కె వి కే మల్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ క్రాంతి కుమార్, మండల వ్యవసాయ అధికారి, కేసముద్రం బి వెంకన్న, గ్రామ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ సంకు శ్రీనివాస్ రెడ్డి మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు, బి సుమన్, ఎండి రహీం , డి రాజేందర్, ఖీ.మురళి మరియు రైతులు పాల్గొన్నారు.



## మహిళల అభ్యున్నతి కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

### ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు

**పెద్దవంగర, అక్టోబర్ 7, (మనం న్యూస్):** మహిళల అభ్యున్నతే ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఉద్దేశమని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎర్రవెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణలో భాగంగా నాలుగవ బ్యాచ్ రెండవ సెంటర్ ను ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా యువతీ యువకుల అభ్యున్నతి కోసం ట్రస్ట్ ద్వారా ఎంతో సేవ చేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరి, జెడ్పిటిసి శ్రీ రామ్ జ్యోతిర్మంయి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ శ్రీనివాస్, మండల నాయకులు శ్రీరాం సుధీర్, శ్రీరామ్ రాము, బోనగిరి లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిని గద్దె దించడం ఖాయం

## కాంగ్రెస్ జిల్లా, నగర అధ్యక్షుల్లు దుర్గా ప్రసాద్, జావేద్
## సోషల్ మీడియా వేదికగా రాహుల్ పై దాడి నీతి మాలిన చర్య
## జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దగ్ధం

**ఖమ్మం, అక్టోబర్ 7(మనం న్యూస్) :** రానున్న ఎన్నికల్లో బిజెపిని గద్దె దించడం ఖాయమని కాంగ్రెస్ జిల్లా, నగర అధ్యక్షుల్లు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, మహమధ్ జావేద్ లు స్పష్టం చేశారు. టిపిసిసి పిలుపు మేరకు జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మోడీ దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ పై పెరుగుతున్న ప్రజాదరణ ను చూసి ఓర్వలేక బిజెపి సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పై దాడులకు దిగుతుందని ఆరోపించారు. పది తలల రావణసుడు రాహుల్ గాంధీ కాదు అని లలిత్ మోడీ, నిరవ్ మోడీ, అధాని అంబానీ ల కు ప్రజా సొమ్మును పంచి పెడుతున్న నరేంద్ర మోడీ అసలైన రవాణాసుడని విమర్శించారు. రాహుల్ గాంధీ నిత్యం ప్రజలతో మమేకమవుతు మోడీ అన్యాయాలను ఎత్తి చూపుతున్నారనే ఇలా ఫోటోలు మార్ఫింగ్ లు చేస్తూ బిజెపి పైచచికా ఆనందం పొందుతుందని విమర్శించారు. అధికారం లోకి రాగానే నల్లధనం ప్రజలకు పంచుతానన్న మోడీ తన బినామీల ఆస్తులు పెంచాడు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన కుటుంబం వారిధని, కుటుంబం కోసం, దోస్తులు కోసం దేశాన్ని విచ్చిన్నం చేసే విధానం బిజెపిదని అన్నారు. రాహుల్ ని విమర్శించే స్థాయి బిజెపి కి లేదని అన్నారు. రాహుల్ పై విమర్శలు ఆపకపోతే కాంగ్రెస్ ఆధ్వర్యంలో బిజెపి ని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, పి సి సి సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, పుచ్చకాయల వీరభద్రం,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు



యడ్లపల్లి సంతోష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతి చంద్రం, రఘునాధపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్, బిసి సెల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, వైరా నియోజకవర్గ కో ఆర్డినేటర్ మద్దినేని రమేష్,జిల్లా లీగల్ సెల్, నగర సేవాదళ్ అధ్యక్షులు గౌస్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, కొంటెముక్కల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, మద్ది వీరారెడ్డి, కాలంగి కనకరాజు, జహీర్ భాయ్, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, బచ్చలకూర నాగరాజు, జగ్రిపోతుల అంజని కుమార్, నగర కాంగ్రెస్ నాయకులు బోజెడ్ల సత్యనారాయణ, తవిడబోయిన రవి, కొత్తపల్లి పుష్ప, జ్యోష్ణ లాల్ సింగ్ నాయక్, మహమూద్, వాసిం, గాదర్ బాబు తదతర నాయకులు పాల్గన్నారు.

# కేసముద్రంలో బతుకమ్మ ఘాట్ నిర్మాణం

**కేసముద్రం రూరల్, అక్టోబర్ 7(మనం న్యూస్) :** కేసముద్రం స్టేషన్ మేజర్ పంచాయితీ పరిధిలోని పెద్దాయి చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ నిర్మాణం చేస్తున్నట్లు సర్పంచ్ బట్టు



శ్రీనివాస్ తెలిపారు. కేసముద్రం స్టేషన్ పెద్దాయి చెరువు వద్ద ప్రస్తుతం ప్రత్యేక బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు బతుకమ్మ ఆడే ఆవరణ పక్కనే నూతనంగా సిమెంట్ కాంక్రీట్ తో ఘాట్ మెట్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. మహిళలు బతుకమ్మ పండగను పురస్కరించుకొని చివరి రోజు సద్దుల వేడుక సందర్భంగా వందలాదిగా బతుకమ్మ ఆడేందుకు, చెరువులో నిమజ్జనం చేయడానికి ఇబ్బందులు లేకుండ ఈ ఏడాది బతుకమ్మ ఘాట్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్,వార్డ్ మెంబర్ తరాల వెంకన్న,బి ఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షుడు రేణికుంట్ల సుధాకర్,వివేక్,జెల్లంపల్లి శీను తదితరులు ఉన్నారు.

# కేసముద్రం పట్టణ బిఆర్‌యస్ మహిళా అధ్యక్షురాలిగా ప్రభు రాణి

**కేసముద్రం రూరల్, అక్టోబర్ 7(మనం న్యూస్) :** కేసముద్రం మండలకేంద్రంలోని కేసముద్రం స్టేషన్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్



ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షురాలిగా ప్రభు రాణి ను ఎన్నుకున్నారు. ప్రభు రాణి నియామక పత్రాన్ని కేసముద్రం ఎంపీపీ వోలం చంద్రమోహన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సట్ల వెంకన్న, వీరేష్, మహేందర్, దేవేందర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో ఎమ్మెల్యే కందాల విస్తృత పర్యటన

## బీటీ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన

**నేలకొండపల్లి, అక్టోబర్ 7(మనం న్యూస్) :** నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాలలో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. మండలంలోని చెన్నారం నుండి జెక్కిపెల్లి వరకు 2 కోట్ల 70 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న బీటీ రహదారి పనులకు పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. నేలకొండపల్లి బైరాగుల గుట్ట నుండి కొత్తూరు బైరవునిపల్లి క్రాస్ రోడ్డు వరకు కోటి 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించే బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి సెంటర్ నుండి చెర్వుమాధారం క్రాస్ రోడ్డు వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే కందాళకి ఘన స్వాగతం పలికారు. చెర్వుమాధారం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ ఆటో యూనియన్ జెండాను ఆయన ఆవిష్కరించారు. మండలంలోని కొంగర గ్రామంలో 70 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న కొంగర నుండి కొంగర రైతువేదిక జిల్లా సరిహద్దు వరకు బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. మండలంలోని మంగాపురంతండా పరిధిలో 25లక్షల రూపాయలతో చెర్వుమాధారం నుండి మంగాపురం తండా రోడ్డుకి కాజ్ వె నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కందాల శంకుస్థాపన చేశారు. అనంతరం మంగాపురంతండాలో 10 లక్షల



రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న ఇఇ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, సిడిసి చైర్మన్ నెల్లూరి లీల ప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సర్పంచులు భూక్య సుధాకర్, రాయపూడి నవీన్, ఎంపిటిసి శీలం వెంకటలక్ష్మి, టిఆర్ఎస్ మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నంబూరి సత్యనారాయణ, వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, గొలుసు రవి, వంగవీటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు యూనిట్లు సద్వినియోగం చేసుకోవాలి

## సర్వేను పరిశీలించిన కలెక్టర్ విపి గౌతమ్

**బోనకల్, అక్టోబర్ 7(మనం న్యూస్) :** దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకుని, దళితులు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ మధిర నియోజకవర్గం బోనకల్



మండలంలోని కలకోట గ్రామంలో పర్యటించి దళితబంధు సర్వే తనిఖీ చేశారు. గ్రామంలోని బలుమూరి సామ్యూల్, తోటపల్లి మురళి, తోటపల్లి రత్నాకర్ ల ఇండ్లకు వెళ్లి వారితో ఇంటరాక్ట్ అయ్యారు. కుటుంబ సభ్యులు, కుటుంబ పరిస్థితి, ఏమి పనిచేస్తున్నది, ఏ యూనిట్ గురించి ఆలోచిస్తుంది, ఆ యూనిట్లో అనుభవం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యూనిట్ల ఎంపికలో సరిగ్గా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రభుత్వం దళితులు ఆర్థికంగా ఎదిగి, తమ కాళ్ళ మీద తాము నిలబడడమే కాక, మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి చేరాలన్నారు. లబ్ధిదారులకు కావాల్సిన ధ్రువీకరణలు ప్రత్యేక మీ సేవ కేంద్రాలు ఏర్పాటుచేసి అందజేస్తామన్నారు. మనం ఏ వృత్తిలో వున్నాం, ఏ వృత్తిలో నైపుణ్యం ఉంది, ఏ యూనిట్ అయితే మన కుటుంబ సభ్యులే నిర్వహించుకోగల్గుతాం, ఏ యూనిట్లకు డిమాండ్ ఉంది అనే ఆలోచన చేయాలన్నారు. దళితబంధు పథక లక్ష్యం, యూనిట్ల జాబితాలపై కరపత్రాలు రూపొందించి అవగాహన కల్పించాలన్నారు. కాలనీల్లో, వీధుల్లో దళితబంధు యూనిట్లపై చర్చ జరగాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ప్రత్యేక అధికారులు జెడ్పి సిఇఓ వి.వి.అప్పారావు, జిల్లా సంక్షేమ

# బతుకమ్మ చీరల పంపిణీ : వనమా

**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 7 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం, లక్ష్మీదేవిపల్లి మండలాల్లోని లబ్ధిదారులకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శనివారం బతుకమ్మ చీరలు పంపిణీనీ ప్రారంభించారు. లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ లో చుంచుపల్లి మండలం, లక్ష్మీదేవి పల్లి మండలంలోని లబ్ధిదారులకు స్వయంగా తన చేతుల మీదుగా బతుకమ్మ చీరలను పంపిణీ చేసి, అనంతరం లబ్ధిదారులను ఉద్దేశించి గౌరవనీయులు కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రసంగించారు. తెలంగాణాలో అతిపెద్ద పండుగగా జరుపుకునే దసరాకు, ఆడబిడ్డలకు బతుకమ్మ కానుకగా ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దన్నలాగా చీర సారె పంపిణీ చేస్తున్నారని వనమా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, ఎంపీపీ లు బాదావత్ శాంతి, బుక్యా సోనా, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, తహసిల్దార్ కె ఆర్ కె వి ప్రసాద్, ఆర్ ఐ లు రాంబాబు, శంకర్,ఎంపీటీసీలు కొల్లు పద్మ, స్వాతి, కోఆప్షన్ సభ్యులు జక్కుల సుందర్, సర్పంచులు భుక్యా పద్మ, రవి, చింటూ, బండ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు శేషాద్రి వినోద్, ఐక్య సత్యనారాయణ, ఇక్బాల్, కనకరాజు మరియు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లాలో 4 సిసిఐ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**– జిల్లా అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు**
**– ఈ నెల మూడో వారం నుండి మార్కెట్లోకి పత్తి వచ్చే అవకాశం**
**– జిల్లాలో 2 లక్షల 373 ఎకరాలలో పత్తి పంట సాగు**
**– 1 లక్షా 20 వేల 224 (ఎంటిఎస్) పంట వస్తుందని అంచనా**
**– సిసిఐ నిబంధనలను రైతులు పాటిస్తే మద్దతు ధర**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 7 (మనం ప్రతినిధి):** 2023-24 కాటన్ మార్కెటింగ్ సీజన్ ఆక్షన్ ప్లాన్ సమావేశాన్ని శనివారం అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు ఆధ్వర్యంలో కొత్తగూడెం కలెక్టరేట్ లో నిర్వహించారు . వ్యవసాయ శాఖ సమాచారం ప్రకారం ఈ సీజన్లో పత్తి 2 లక్షల 373 ఎకరాలలో పంట సాగు చేయడం జరిగిందని, వ్యవసాయ శాఖ సమాచారం ప్రకారం 1 లక్షా 20 వేల 224 ఎంటిఎస్ పంట వస్తుందని అంచనాలు ఉన్నాయని, ఈ పత్తి పంట అక్టోబర్ 3 వ వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 4 కొత్తగూడెం , ఇల్లందు , బూర్గంపాడు మరియు భద్రాచలంలలో సిసిఐ సెంటర్లను ప్రతిపాదన చేయడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు తెలిపారు.2023-24 మార్కెటింగ్ సీజనులో భారత పత్తి సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సిసిఐ ) వారి ద్వారా పత్తి పంటను అమ్ముకొని కనీస మద్దుతు ధర క్వింటాల్ కు రూ .7, 020 పొందాలంటే రైతులు సమీపంలో గల వ్యవసాయ విస్తరణ అధికారులు , మండల వ్యవసాయ అధికారులు మరియు జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా రైతు పండించిన పత్తి పంటను ఖచ్చితంగా ఆధార్ నెంబర్ కలిగి ఉన్నట్లు రుజువును సమర్పించాల్సి ఉంటుందని రాంబాబు తెలిపారు. వేలిముద్ర ( బయోమెట్రిక్ విధానం ద్వారా ఆధార్ ప్రమాణీకరణ ( ఆధార్ ఆథెంటికేషన్) చేయించుకోవాలని, ఏదైనా కారణం వల్ల వేలిముద్ర విధానం ద్వారా ఆధార్ ప్రమాణీకరణ విఫలమైతేవేలిముద్రల నాణ్యత తక్కువ ఉన్నట్లయితే , కంటి శుక్లాలు ( ఐరిష్ స్కాన్ ) లేదా ముఖ ప్రమాణీకరణ విధానం ద్వారా , వేలిముద్రలు లేదా కంటి శుక్లాలు ( ఐరిష్ స్కాన్ ) లేదా ముఖ ప్రమాణీకరణ విజయవంతం కానట్లయితే ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ( వన్ టైం పాస్ వర్డ్- ఒటిపి ) లేదా కాలపరిమితితో కూడిన ఒక్కసారి మాత్రమే ఉపయోగించే పదం ( టైం బెస్ట్ వన్ టైం పాస్ వర్డ్- టైం బేస్డ్ ఒటిపి) ద్వారా ప్రమాణీకరణ అందించబడుతుందని అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. బయోమెట్రిక్ లేదా ఒక్కసారి మాత్రమే ఉపయోగించే పదం ( వన్ టైం పాస్ వర్డ్- ఓటిపి ) లేదా కాల పరిమితితో కూడిన ఒక్కసారి మాత్రమే ఉపయోగించే పదం ( టైం బెస్ట్ వన్ టైం పాస్ వర్డ్- టైం బేస్డ్ ఓటిపి) ద్వారా ప్రమాణీకరణ సాధ్యంకాని అన్ని సందర్భాలలో భౌతిక ఆధార్ లేఖపై ముద్రించబడిన 'క్యూఆర్' కోడ్ ద్వారా ప్రమాణీకరణ అందించ బడుతుందని రాంబాబు తెలిపారు.ఆధార్ నంబర్ కలిగిలేని పక్షంలో ఆధార్ నమోదు గుర్తింపు పత్రము మరియు వీటిలో ఏదేని ఒక ధ్రువీకరణ పత్రము అనగా శాశ్వత ఖాతా సంఖ్య ( పాన్ కార్డ్) లేదా పాస్ పోర్ట్, లేదా ఓటరు గుర్తింపు కార్డు, లేదా ఫోటోతో కూడిన బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీసు పాస్ బుక్, లేదా డ్రైవింగ్ లైసెన్స్, లేదా గెజిటెడ్ అధికారి జారీ చేసిన వ్యక్తి ఫోటో ఉన్న గుర్తింపు కార్డు, లేదా మంత్రిత్వ శాఖ ద్వారా పెర్కొనబడిన ఏదైనా ఇతర పత్రం ద్వారా ప్రమాణీకరణ అందించబడుతుందని అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు తెలిపారు.రైతు సోదరులు గమనంలో కి తీసుకోవాల్సిన అంశాలను వివరిస్తూ, పై విధంగా ఆధార్ ప్రమాణీకరణ జరిగిన తరువాతనే పత్తి పంట కొనుగోలు ప్రక్రియ మొదలవుతుందని, ఆధార్ ప్రమాణీకరణ జరగని పక్షంలో పత్తి పంట కొనుగోలు చేయబడదని తిరస్కరించబడుతుందని, మరియు పత్తి పంట కొనుగోలు కేంద్రం నుండి తిరిగి వెనక్కి పంపబడుతుందని, కనుక రైతులు తప్పనిసరిగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు మండల వ్యవసాయ అధికారులు మరియు జిల్లా వ్యవసాయ అధికారి వారి ద్వారా వెంటనే తమ పత్తి పంటను ఆధార్ ప్రమాణీకరణ చేయించుకోవాలని అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు తెలిపారు.అలాగే పత్తి రైతు సోదరులు పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సిసిఐ) కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చే క్రమంలో నాణ్యత ప్రమాణాల దృష్ట్యా మాత్రమే పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, కనుక రైతులు నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలని తెలియజేసారు. తేమశాతం 8 నుండి 12 వరకు వున్న పత్తిని మాత్రమే సిసిఐ వారు కొనుగోలు చేస్తారని, పత్తి యొక్క సహజమైన రంగు మారకూడదని, నాణ్యతను బట్టి వివిధ రకాల పత్తిని వేరు వేరుగా మరియు లూజుగా కొనుగోలు కేంద్రానికి తీసుకొని వస్తే, తగిన మద్దతు ధర లభిస్తుందని, తేమ శాతం 8 కన్నా ఎక్కువగా ఉంటే ఒక్కో శాతానికి మద్దతు ధర నుండి 1 శాతం ధర తగ్గింపబడుతుందని రాంబాబు తెలిపారు.12 శాతం కంటే ఎక్కువ తేమ శాతం ఉన్న పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేయరని, నాణ్యత లేని పత్తిని, రంగు మారిన పత్తిని, వర్షానికి తడిచిన పత్తిని సిసిఐ వారు కొనుగోలు చేయరని అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. పై విధంగా ఆధార్ ప్రమాణీకరణ జరిగిన తరువాత పత్తిపంట కొనుగోలు ప్రక్రియ ముగిసిన అనంతరం, ఆధార్ అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతా సంఖ్యకు మాత్రమే డబ్బులు జమచేయబడుతుందని, అలాగే ఆధార్ తో బ్యాంకు ఖాతా అనుసంధానం చేయబడనిచో డబ్బులు తమ ఖాతాలో జమచేయబడవని, కనుక పత్తి రైతులు తమ దగ్గరలోని ఆధార్ సెంటర్ కు వెళ్లి బ్యాంకు ఖాతా ఆధార్ లింక్ అయిందో లేదో పరిశీలించుకోవాలని, ఒక వేళ ఆధార్ లింక్ కాకపోతే పత్తి రైతులందరూ తమ బ్యాంకు ఖాతాను ఆదార్ తో లింక్ చేయించు కోవలసిందిగా రాంబాబు రైతులకు సూచించారు. వాడుకలో ఉన్న బ్యాంకు ఖాతాను ఆధార్ తో అనుసంధానం జరిగినట్లుగా ముందస్తుగానే నిర్ధారణ చేసుకోవాలని, సి.సి.ఐ పత్తి రైతులకు చెల్లింపులు నేరుగా వారి ఆధార్ కి లింక్ చేయబడిన బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేస్తారని, ఇది ఆన్లైన్ ఇ-పేమెంట్ సిస్టం ద్వారా జరుగు తుందని తెలిపారు. ఈ సమావేశంలోజిల్లా మార్కెటింగ్ అధికారి ఎమ్.ఎ అలీమ్, జిల్లా వ్యవ సాయ అధికారి కె అభిమన్యుడు, తూనికలు కొలతల శాఖాధికారి , అగ్నిమాపక శాఖ, రవాణా శాఖ, పత్తి కొను గోలు అధికారులు , విద్యుత్ శాఖ, కాటన్ మార్కెట్ కార్యదర్శులు వి .వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి , కొత్తగూడెం పి.నిర్మల , సెక్రటరీ , వ్యవసాయ మార్కెట్ కమిటీ , ఇల్లందు, బూర్గంపాడు కె.రాము, సెక్రటరీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ , భద్రాచలం జిన్నింగ్ మిల్ ఓనర్స్ , వ్యాపారులు హాజరయ్యారు.

# పర్యాటక రంగం అభివృద్ధికి సీఎం కె.సీ.ఆర్ కృషి : ఎంఎల్ఏ వనమా



**పాల్వంచ, అక్టోబర్ 7 (మనం న్యూస్):** పర్యాటక రంగం అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం పాల్వంచ మండలంలోని కిన్నెరసాని లో సుమారు 10.77 కోట్లతో మంజూరు అయిన అద్దాలమేడ, లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఇల్లెందు క్రాస్ రోడ్ వద్ద సుమారు 12.36 కోట్లతో మంజూరు అయిన హరిత హోటల్ ను బడ్జెట్ హోటల్ వనమా ప్రారంభించారు. అసంపూర్తిగా మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయవలసిందిగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు. అద్దాల మేడను, కిన్నెరసాని రిజర్వాయర్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ కిన్నెరసాని అందాలను పర్యాటకులు వీక్షించేందుకు అద్దాలమేడను, బోటు షికారును, రెస్టారెంట్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డివిజినల్ ఫారెస్ట్ అధికారి జి. కృష్ణ గౌడ్, ఎఫ్ డి ఓ దామోదర్ రెడ్డి, టూరిజం డి ఈ. ఎన్. రామకృష్ణ, టూరిజం హరిత మేనేజర్ మూర్తి, ఏ ఈ. జి. వెంకట నాగ ప్రసాద్, కాంట్రాక్టర్ మహేందర్ రెడ్డి, జడ్పిటిసి బరపటి వాసుదేవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, ఎంపీటీసీ అచ్చా శోభారాణి, అజ్మీరా నేజి, సర్పంచులు బొర్రా వీర కుమారి, సాదు నాయక్, పసల గోపి, కొంగర అప్పారావు, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, మల్లెల శ్రీరామ్మూర్తి,పూసల విశ్వనాథం, నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఆడెపు చిన్న వెంకట్రామయ్య, అంబేద్కర్, చైతన్య, కందుకూరి రాము, ఉదయ్,వీరన్న,నవభారత్ ఆనంద్తదితరులు పాల్గొన్నారు..

# వ్యాధుల బారి నుండి ప్రజలను రక్షించండి

**– యుద్ధ ప్రాతిపదికన మైలారంలో వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలి**
**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**
**– మైలారం గ్రామాన్ని సందర్శించిన నేతల బృందం**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 7 (మనంప్రతినిధి):** ప్రాణాంతక వ్యాధుల భారినపడి ఇబ్బందులు పడుతున్న కొత్తగూడెం నియోజకవర్గం మైలారం గ్రామ ప్రజలను రక్షించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు వైద్యశాఖ అధికారులను కోరారు. మైలారం సిపిఐ గ్రామ శాఖ సూచనమేరకు సిపిఐ నేతలబృందం శనివారం మైలారం గ్రామాన్ని సందర్శించి బాదిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నీటి కాలుష్యం, పారిశుద్ధ్య సమస్యతో గ్రామ ప్రజలు కిడ్నీ, కీళ్ళ నొప్పులు, ఇతర విషజ్వరాల భారిపడుతున్నారని, పేద కుటుంబాలు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. గ్రామంలో ప్రజలు వ్యాధుల భారినపడుతున్నప్పటికి వైద్య ఆరోగ్య శాఖ స్పందించకపోవడం విచారకరమన్నారు. తక్షణమే గ్రామంలో ఉచిత వైద్యశిభిరాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యసేవలు అందించాలని, రక్షిత మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా వైద్యశాఖ అధికారినితో ఫోన్లో మాట్లాడి యుద్ధప్రాతిపదికన వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎసకె.సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మి పతి, ఉపసర్పంచ్ తేజావత్లాలు, ఎంపిటిసి కుంజ రాంబాబు, మాజీ సర్పంచ్ జనార్ధన్, నాయకులు జలీల్పాషా కారం చిన్ని, వంక శ్రీను, బానోతు బదియా, హనుమా తదితరులు పాల్గొన్నారు.

16 మనం
Follow : @Manamnews
ఆదివారం 08 10 2023 ఖమ్మం
www.manamnews.com
epaper.manamnews.com
మహబూబాబాద్

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

**– కమర్షియల్ వ్యాపారానికి అవకాశం కల్పించి రైతులకు అన్యాయం చేయొద్దు**
**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**
**– నిర్మాణంలో ఉన్న వ్యాపార సముదాయాలను సందర్శించిన సిపిఐ బృందం**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 7 (మనంప్రతినిధి):** పట్టణంలోని రైతుబజార్లో రూ.4కోట్ల వ్యయంతో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి వ్యాపారులకు అప్పగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధికారులను కోరారు. సిపిఐ ప్రతినిధిబృందం శనివారం ఇంటిగ్రేటెడ్ వ్యాపార సముదాయాలను సందర్శించి వ్యాపారులు ఇబ్బందులను అడిగి తెలుసుకొని నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు నిర్మాణంలో జరుగుతున్న లోపాలను ప్రతినిధిబృందానికి వివరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇంటిగ్రేటేడ్ వ్యాపార సముదాయాల నిర్మాణం చేపడుతుండడాన్ని తాము స్వాగతిస్తున్నామని, ఐతే ఈ నిర్మాణాలు వ్యాపారుల అభీష్టం మేరకు జరగాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటేడ్ వ్యాపార సముదాయాల నిర్మాణాలకు భిన్నంగా కొత్తగూడెంలో నిర్మాణం చేపడుతున్నారని, ప్లాన్ మార్చడం వల్ల ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో కమర్షియల్ వ్యాపారాలకు గదులు కేటాయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, కమర్షియల్ వ్యాపారానికి అవకాశం కల్పించే రైతులకు, ఇక్కడి కూరగాయలు, పండ్ల వ్యాపారులకు అన్యాయం జరిగే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఎంతో కాలంగా ఇక్కడ వ్యాపారాలు చేసుకునే ప్రతీ వ్యాపారికి సరిపడ గదులు నిర్మించి ఎలాంటి వివాదాలు లేకుండా అప్పగించాలని, పూర్తి స్థాయిలో విద్యుత్, నీటి సదుపాయం వంటి కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. చాలాకాలంగా తాత్కాలిక షెల్టర్లలో వ్యాపారాలు చేసుకుంటూ వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని, వీరి ఇబ్బందులు పరిగణలోకి తీసుకొని త్వరిగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. వ్యాపారుల అభిప్రాయాలు తెలుసుకున్న కూనంనేని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి నిర్మాణాల మార్పు అంశాలను వివరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, జిల్లా నాయకులు గెద్దాడు నగేష్, నూనావత్ గోవిందు, వ్యాపారులు రాము, స్వామి, వెంకటేశ్వర్లు, దేవేందర్, మదన్లాల్ తదితరులు పాల్గొన్నారు.

# 240 యూనిట్ల ఉచిత కరెంటు హామీ మొక్కుబడేనా...?

**ఎన్పీడీసీఎల్ సంస్థకు 8 నెలకాలంగా బిల్లులు చెల్లించని ప్రభుత్వం**
**బిల్లులు చెల్లించాలని న్యాయ బ్రాహ్మణులను, రజకులపై ఒత్తిడి**



**భద్రాచలం ,అక్టోబర్ 7( మనం న్యూస్):** ప్రభుత్వం నుంచి 240 యూనిట్ల ఉచిత కరెంటు హామీ ఇచ్చినప్పటికీ ఎన్పీడీసీఎల్ అధికారులు బిల్లులు చెల్లించాలని గత కొద్ది రోజులుగా వత్తిడి చేస్తున్నారని భద్రాచల శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య దృష్టికి నాయి బ్రాహ్మణులు, రజకులు తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన వీరయ్య కరెంట్ ఆఫీస్ కు వెళ్లి భద్రాచలం డి ఈ ని కలిసి ఉచిత కరెంటును ప్రభుత్వం ఇచ్చినప్పుడు బిల్లులను ప్రభుత్వం దగ్గర నుంచి తీసుకోవాలి తప్ప వారి పై బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి హామీ కూడా తూతూ మంత్రంగానే ఉంటున్నాయని, దానిలోని ఒక హామీయే నాయి బ్రాహ్మణులు, రజకులకు 240 యూనిట్ల కరెంటు ఉచిత హామీ అని అన్నారు. ఇచ్చిన నాటినుండి కేవలం మూడు నెలలపాటు బిల్లులు సంస్థకు ప్రభుత్వం చెల్లించిందని, గత ఎనిమిది నెలల కాలంగా బిల్లులు ఆపివేయడంతో సంస్థ అధికారులు నాయి బ్రాహ్మణులను,రజకులను బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని తూతూ మంత్ర హామీలు ఇచ్చే బిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగ్గిన విధంగా ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్,సినియర్ కాంగ్రెస్ నాయకులు బోగాల శ్రీనివాసరెడ్డి,బలుసు నాగ సతీష్,చెంచు సుబ్బారావు,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఖాన్, ఎన్ఎస్యూఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసమల రాము,మాగపూ రాజు,సిద్ది గణేష్,పిలక వెంకటరమణ రెడ్డి,శిలం రామ్మోహన్ రెడ్డి,సందీప్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జెసి మాల్ ప్రారంభం

**సందడి చేసిన హీరోయిన్ రీతు వర్మ**
**భారీగా తరలివచ్చిన జనం**



**ఖమ్మం అక్టోబర్7(మనం బ్యూరో) :** ఖమ్మంలో జెసి మాల్ అట్టహాసంగా ప్రారంభమైంది. అధునాతన అంగులతో రూపుదిద్దుకున్న జెసి మాల్ నూతన వస్త్రాలయం, సిల్వర్ జ్యుయలరీ షోరూమ్ లను ప్రముఖ సినీ తార రీతు వర్మ శనివారం ఖమ్మం గుమ్మంన అట్టహాసంగా ప్రారంభించారు.ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మించిన జెసి మాల్ ఫ్యాషన్ ఫర్ ఆల్ ను గ్రాండ్ గా ఆమె ప్రారంభించేందుకు ఖమ్మం విచ్చేయడంతో సినీనటి రీతు వర్మను చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు.ఇల్లందు క్రాస్ రోడ్డు ప్రాంతాలు జన సందోహంగా మారింది.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నాణ్యమైన, నమ్మకమైన, వస్త్రాలు, వెండి అభరణాలు అతి తక్కువ ధరలలో ప్రజలకు అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా సంతోషంగా ఉండాలని , అన్ని పండగలు నూతన వస్త్రాలతో హ్యాపీగా జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అనేక దశాబ్దాలుగా జెసి మాల్ సరసమైన ధరలకు సరికొత్త డిజైన్లతో రూపొందించిన వస్త్రాలను, వెండి అభరణాలను అందుబాటులో ఉంచడం గొప్ప విశేషమని, ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు చుట్టుపక్కలకు చెందిన పలు జిల్లాల ప్రజలు ఆదరించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా దిగు దిగు.. దిగు దిగు ..దిగు నాగో.! ఓ నాగో..!! దిగు సుందరి నాగో అనే పాటకు రీతు వర్మ యాంకర్ బిగ్ బాస్ షో ఫ్రేమ్ కాజల్ తో కలిసి స్టెప్పులు వేసి ప్రేక్షకులను కనువిందు చేశారు. అభిమానులతో కలిసి సెల్ఫీలు దిగారు. నవ్వుతూ ఆడి,పాడి అభిమానులకు రెట్టింపు అయినా





ఉత్సాహాన్ని అందించారు.సినీ నటి రీతు వర్మను చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు. షాపింగ్ మాల్ పరిసర ప్రాంతాలు జన సందోహంతో నిండిపోయింది.ఈ కార్యక్రమంలో జెసి మాల్ నిర్వహకులు కృష్ణారావు, వెంకటరెడ్డి, మర్రి జమున రెడ్డి, మర్రి మధుమతి రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతం

**ఖమ్మం, అక్టోబర్ 7(మనం న్యూస్) :** నెల నెలా ఉచిత మెడికల్ వైద్య శిబిరానికి యువ డాక్టర్లు సహకారం ఎల్లప్పుడూ వుంటుందని ఇండస్ హాస్పిటల్స్ డాక్టర్ అల్లంపాటి రమేష్ రెడ్డి, డాక్టర్ జొన్నలగడ్డ వరుణ్ పేర్కొన్నారు. ప్రముఖ డాక్టర్లు సి భారవి, పి సుబ్బారావు, జెట్ల రంగారావు పర్యవేక్షణలో శనివారం ఖమ్మం మంచికంటి హల్ లో జరిగిన మెడికల్ శిబిరంలో వారు పాల్గొని ప్రసంగించారు. అనంతరం షుగర్, బిపి, ఫిట్స్ (మూర్ఛలు), పక్షవాతం సమస్యలకు పరీక్షించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. అలాగే ప్రతి నెలా కంటి, చెవి, ముక్కు, గొంతు పరీక్షలు కూడా ఉచితంగా అందించనున్నట్లు, తిరిగి వచ్చే నెల నవంబర్ 4న మొదటి శనివారం మెగా మెడికల్ క్యాంపు ఉంటుందని, షుగర్ టెస్ట్ లు ఇక్కడే ఉంటుందని, టిఫిన్ ఉచితమని, ఉదయం 6 గంటల నుంచి శిబిరం ప్రారంభమవుతుందని మంచికంటి హల్ క్యాంప్ నిర్వాహకులు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, బివికె ట్రస్ట్ చైర్మన్ వై.శ్రీనివాసరావు తెలిపారు. అలాగే ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన వైద్యుడితో ఉచితంగా మెడికల్ టెస్ట్ లు చేయించనున్నట్లు తెలిపారు.